Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

నిడిపత్రిక అణా.

Editor S SAMBHU PRASAD

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 15-9-42 * No. 155

గాంధిమహాత్మునితో సంప్రతించటం అవసరము

కాంగ్రెసుతో రాయబారం

అమెరికా, చైనాల మధ్యవర్తిత్వం

వెర్నను బార్డులెటు సూచన

కామన్ వెల్తు ఉద్యమసమావేశంలో ప్రసంగాలు

లండను, సెప్టెంబరు 15:—

కొత్తగా యేర్పడ్డ రాజకీయసంస్థ యగు కామనువెల్తు ఉద్యమ సమావేశంలో సోమవారంరాత్రి పార్లమెంటు సభ్యులగు వెర్నను బార్డులెటుగారు మాట్లాడుతూ మిలిటరీ కారణాలచేత ఇండియను కాంగ్రెసుతో రాయబారాలు తిరిగి ప్రారంభించవలెనని యీ క్రొత్తఉద్యమము సూచించుచున్నట్లు చెప్పిరి. అమెరికా, చైనా, యితర దేశాలు సూచాపాల్గొనటానికి తగ్గ మధ్యవర్తిత్వాన్ని యేర్పరిచి గా యేర్పాటుచే యాలనిన్నివారు కోరిరి. యుద్ధభారాన్నంతను రష్యా వహిస్తూ ఉండగా కొలదిమాసముల నుండియు మనము యేమిన్నీ చేయజాలకపోతిమని వారు చెప్పిరి.

ఇంపీరియలిజము వద్దు

ఈ ఉద్యమనాయకులలో ఒకరును, పార్లమెంటు సభ్యులును అగు సర్ రిచర్డు ఆక్లండుగారు మాట్లాడుతూ బ్రిటిషుప్రజలు ఇంపీరియలిజమును కోరుచు లేదనియు, బ్రిటిషు ఇంపీరియలిజము చైనను కోరుట లేదనియు, యుద్ధానంతరము జర్మనీమీద పగదీర్చుకొనవలెనని సర్ రాబర్టు వాన్సిటార్టు సూచించిన విధానాన్ని అధికసంఖ్యాకులు అంగీకరించుటలేదనియు చెప్పిరి. ఈ కొత్త ఉద్యమం రెండు ప్రధానాంశములను తలపెట్టినది. ఈ దేశంలో బొగ్గుపరిశ్రమ బాగా జరిగేట్లు చేసి అందరికీ అది దొరికేటట్లు చేయటం ఒకటి. పార్లమెంటు యెన్నికలు జరిపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని మార్చటం యింకొకటి.

సుప్రసిద్ధ నవలారచయిత జే. బి. ప్రీస్లీగారు మాట్లాడుతూ కామనువెల్తు ఉద్యమాన్ని ప్రారంభించటంలో ఉద్దేశము ప్రధాన పరిశ్రమల యాజమాన్యం అందరికీ ఉండేటట్లుచేసి, అప్పుడైన ప్రజాస్వామ్యాన్ని స్థాపించేట్లు చేయటమని చెప్పి.

యుద్ధ సప్లయిలు

ఉత్పత్తిలో జరిగిన వృద్ధి

ప్రభుత్వపు స్కీములగూర్చి భారత శాసనసభలో ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 14:—

నేటిదినము భారతశాసనసభలో సప్లయి డిపార్టుమెంటు విషయమై అడుగబడిన ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు సర్ హరీసింగ్ గౌరు గారు ఈ డిపార్టుమెంటువారు చేయుచున్న పనులగూర్చి ఈ క్రింద వివరములు తెలిపిరి:—

ఆయుధసామగ్రిని ఉత్పత్తిచేయు రెండు కొత్త ఫాక్టరీల స్థాపించుటకై తయారు చేయబడిన స్కీములను ప్రభుత్వమువారు ఆమోదించిరి. మరియొక స్కీములిమ్మనుమై బ్రిటిషు ప్రభుత్వమువారు ఆలోచనలు జరుపుచున్నారు.

ఉక్కుపారిశ్రామికులతో సంప్రదింపులు జరిపినమ్మట ఉక్కు ఉత్పత్తి అధికము చేయుటకు రెండుకొత్తస్కీములు అమలునందుంచ తీర్మానింపబడినది. కొత్తగ రేడియోస్టేషనులు ఉత్పత్తిచేయుమైకూడ మరియొక స్కీము తయారుచేయబడినది.

గంధకం ఉత్పత్తిని అధికము చేయుటకై సమగ్రమగుస్కీము తయారు చేయబడినది.

పెట్రోలియం విషయమై పరిశోధనలు గావించుటకు ఒక ఒప్పందపత్రిక ఖరారైనది. ఈ ఒప్పందపత్రికననుసరించి వెంటనే పనులుప్రారంభింపబడును.

నావలనిర్మాణము రెండు కొత్త కర్మాగారాలు ఏర్పరచబడినవి.

మిగ్యువిషన్ ఉత్పత్తిచేయు పట్టులకు బాయిలర్లకు ఆర్డరులు ఇవ్వబడినవి.

వైనికశాఖకు పోలీసులను తయారుచేయు ఫాక్టరీలు ప్రభుత్వమువారి కంట్రోలులోనికి తీసికొనబడుచున్నవి. భారతదేశంలోని రబ్బరును పూర్తిగా వినియోగించుటకుగాను రబ్బరు కంట్రోలరు అన్ని ఏర్పాటులు గావించుచున్నారు.

ముస్లిములకు స్వయం నిర్ణయాధికారం

అన్నిపక్షాలవారు ముందుగా అంగీకరింపవలెనని జిన్నా కోరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:—

"ముసల్మానుల ఆశయమైన పాకిస్థానానికి ప్రతికూలమైనట్టిగాని పాకిస్థాన ఆశయ స్ఫూర్తికి భంగకరంగా పరిణమించేటటువంటిగాని తాత్కాలిక ప్రభుత్వనిర్మాణానికి యుద్ధావసరాన్నిబట్టి, బలవంతంగా మేము అంగీకరింపజాలము." అని ముస్లిం లీగు నాయకుడైన శ్రీ మహమ్మదాలీ జిన్నాగారు 13 వ తేది న్యూఢిల్లీలో జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

ముస్లిములకు స్వయంనిర్ణయసూత్రం

జిన్నాసాహేబుగారు ఇంకా ఇలా చెప్పారు. 'ముందు మాతో ఒడంబడిక స్థిరపరచుకొని, మా ఆమోదాన్ని పొందినట్లయితే ప్రభుత్వంవారినుంచి ప్రజాయత్తం చేయబడగల అధికారానికి పరిమితి వుండనక్కరలేదు. కాని అందుకుగాను అన్నిపక్షాలవారూ ముసల్మానుల స్వయం నిర్ణయసూత్రాన్ని ఆమోదించాలి, హామీయివ్వాలి ముసల్మాను ప్రజాభిమతాన్ని అనుసరించి భారతదేశ విభాగానికి అంగీకరిస్తామని ముందుగా ప్రమాణంచేయ్యాలి. ఈ మరణము ముందుగా అంగీకరించక ప్రస్తుత రాజ్యాంగ నిర్మాణానికి సంబంధించిన తాత్కాలిక ప్రభుత్వాన్ని నిర్మించేటట్టయితే మాపని సాలీడుగూటిలోకి సరాసరి నడిచివెళ్లే ఈగ సామితవుతుంది. తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణంలో ప్రస్తుత రాజ్యాంగ నిర్మాణావరణను అతిక్రమించినట్టయితే సంపూర్ణమైన, ప్రధానమైన రాజ్యాంగపు మార్పులను చేయకతప్పదు. నూకు హామీ లేకుండా అలాంటిప్రధానమైన మార్పులే జరిగినట్టయితే యుద్ధానంతరం మాస్థితి నిస్సహాయమౌతుంది"

చర్చిల్ ప్రసంగంమీద జిన్నాగారు తమ అభిప్రాయం తెలియజేస్తూ కాంగ్రెసు ప్రారంభించిన ఉద్యమం బ్రిటిషువారిమీదనూ, ప్రభుత్వంమీదనే కాకుండా ముస్లిం లీగుమీదనూ, కాంగ్రెసేతరసంస్థ లన్నిటిమీదనూ యుద్ధాన్ని ప్రకటించడమేఅన్నారు. కాంగ్రెసు శాసనోల్లంఘనాన్ని ముస్లిం లీగువారూ, తక్కిన కాంగ్రెసేతరులూ అంగీకరించకపోవటమే కాకుండా ఇందుకు తీవ్రమైన ప్రాతికూల్యం కూడా తెలియజేశారు. ఈ ఉద్యమం న్యాయవిరుద్ధమూ, చట్టవిరుద్ధమూ, అంతేకాదు; అంతకంటె ఆక్షేపణకరమైన విషయం ఇది దేశంలో ప్రజల్లో అంతర్యుద్ధాన్ని పురికొల్పటం.

చర్చిలు ప్రకటనపై విమర్శ

చర్చిల్ గారి ప్రసంగంపైన జిన్నాసాహేబుగారు వ్యాఖ్యానంచేస్తూ కాంగ్రెసు తానే యావద్భారతదేశం తరఫున ప్రతినిధిగా మాట్లాడుతూ వచ్చిందనీ, గతబొంబాయి సమావేశంలోకూడా గాంధి నెహ్రూలు పుర్రయాలూ ఆర్భాటరసిలో నే మాట్లాడినారనీ, ముస్లింలీగు ప్రజాహితపక్షం కాదనీ, ముసల్మానులు యావన్మంది కాంగ్రెసుపక్షమే నని నెహ్రూ వాదించినాడనీ, భారతదేశ యథార్థ పరిస్థితులను గుర్తించలేని విదేశీయులీ దుష్టప్రచారాన్ని నమ్ముతూ వచ్చారనీ, చర్చిల్ మంత్రి ఈ వాదాన్ని తుదాతుదకలు చేశాడని జిన్నాగారు నాక్షేపించిరి.

భారతదేశాని కంతటికి తానే ప్రతినిధినని కాంగ్రెసు ప్రకటించియుండలేదని ఒక విలేఖరిఅనగా, నీతో వాదానికిదిగటం నాకిష్టంలేదు' అన్నారు జిన్నాగారు.

'హిందూమహాసభ వైఖరి'

హిందూమహాసభ వైఖరినిగురించి జిన్నాగారు తమ అభిప్రాయాన్ని ప్రకటిస్తూ ఇలా అన్నారు. 'హిందూమహాసభవారు చల్లకొచ్చి ముంతదాచారు. అదొక సుగుణం. ఈ భారతఖండంలో హిందూరాజ్యాన్ని స్థాపించాలనీ, ముసల్మానులు అందుకు లోబడాలనీ కుండబద్దలు కొట్టినట్లు నిర్మొహమాటంగా వారు చెప్పేస్తారు. ముసల్మానులు సరిగా నడుచుకోకపోయినట్టయితే వారిని యీరులలాగా చూస్తామని కూడా వారు అంటారు.

చర్చిల్ మంత్రిచేసిన ప్రసంగంలో ముస్లిములీగుయొక్క ప్రాముఖ్యతను గుర్తించి, లీగు ఆశయాలను నెరవేర్పగల చిహ్నాలేమీ సూచింపబడలేదని జిన్నాగారన్నారు.

ముస్లింలీగుతో చేరమాడవలసిన దేమీ లేదనీ, ముస్లింలీగు ఆశయాలు సహేతుకములేననీ, హిందువులకూ, ముసల్మానులకు కూడా స్వతంత్రం కావాలనే ముస్లింలీగు యొక్క ఆశయమనీ, ఇండియాలో మాదు వంతు లిదివరకే హిందువులు తమచేబులో పెట్టుకొని వున్నారనీ, చేరమాడి ఎలాగైనా ఆ నాలుగోవంతుకూడా లాగికొని ముసల్మానులను బయటికి నెట్టివేయటానికి చూస్తున్నారనీ జిన్నాగారు వక్కాణించారు.

బ్రిటిషుప్రభుత్వం వైఖరి

బ్రిటిషు ప్రభుత్వం కాంగ్రెసును తెగనాడినప్పటికీ, కాంగ్రెసు అంగీకరిస్తేనేగాని రాజ్యాంగ సంస్కరణ కొనసాగదనే వైఖరిని కనుపరుస్తూవుంటున్నదనీ, ఇందుకు తాము తీవ్రమైన ఆక్షేపణను ప్రకటిస్తున్నామనీ ముస్లింలీగు నాయకు లన్నారు.

మహమ్మదీయుల స్థితి

ముస్లింలీగు యుద్ధప్రయత్నాలకు తోడ్పడలేదని అంటూ ముస్లింలీగుస్థితి గుమ్మడిపండు వలుగా వుందన్నారు. జిన్నాగారు గుమ్మడిపండు బోయి కత్తిపీట మీద బడ్డా గుమ్మడిపండుకే మోసం. కత్తిపీట వెళ్లి గుమ్మడిపండుమీదబడ్డా గుమ్మడిపండుకే మోసం. బ్రిటిషు ప్రభుత్వ విధానంవల్ల ఆగ్రహంకలిగి 'ప్రభుత్వంతో సహకారం చెయ్యవద్దు. ఇబ్బంది పెట్టండి' అంటేనా, యిప్పటికంటె కనీసం ఐదువందలరెట్లు యెక్కువ నిరోధం ఏర్పడుతుంది. ముసల్మానులు హిందువులకంటె 500 రెట్లు ఎక్కువ ధైర్యసాహసం కలిగినవారు. కాని, దానివల్ల ప్రయోజనం? విదేశీయు డెవ్వడైనా ఏ దిక్కునుంచో వొక దిక్కునుంచి వచ్చుమీదబడతాడు. లేదా, అంతర్యుద్ధం తప్పదు. కాబట్టి, మా స్థితి గుమ్మడిపండు స్థితి అన్నాను" అని జిన్నాగారనిరి.

చెన్నరాష్ట్రంలో సాముదాయిక జరిమానాలు

(*)

2 లక్షల 35 వేలు

రాష్ట్రపరిస్థితిగూర్చి ప్రభుత్వప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 15:—

నేడు మద్రాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

ఈ క్రిందివిధముగా నీరాష్ట్రమున సామూయిక జరిమానాలు విధింపబడినవి:

గుంటూరుజిల్లా చీరాల, పేరాల, బోడిపాలెం, రామకృష్ణాపాలెం, నవాబుపేట 75 వేలు.

నిడుబ్రోలు, పొన్నూరు, 20 వేలు, ఒంగోలు టవును 5 వేలు, బాపట్ల, విజయలక్ష్మిపురం, మనుబోలు కండనపాలెం. 5 వేలు

అనంతపురంజిల్లా కారుకొల్లుగ్రామం సుంతకల్లుగ్రామం 20 వేలు.

పశ్చిమగోదావరి దెందులూరు కొవ్వలి 2 వేల 5 వందలు.

మన్నారుగుడి 50 వేలు తంజావూరుజిల్లా తిరువాడి రూ 2500, కారియపుడి 50 వేలు. రామ్నాడుజిల్లా పాలంకుచ్చి 5 వేలు.

వైస్రాయి అంగీకారమును గోరుతూ డా॥ ముఖర్జీ లేఖ

ప్రతిష్టంభనివారణకై ప్రయత్నములు-జిన్నాగారి వైఖరి

హిందూమహాసభా నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:—

'ఇంతవరకూ మేము చేసిన ప్రయత్నాలవల్ల మహాత్మాగాంధిగారితోనూ, తక్కిన కాంగ్రెసు నాయకులతోనూ వెంటనే సంప్రదింపులు జరపవలసిన సమయం ఏర్పడింది' అని హిందూ మహాసభ నాయకులు డా॥ శ్యామప్రసాదముఖర్జీ, డా॥ మూంజే, యన్. సి. ఛటర్జీ, మెర్‌ఛంద్ ఖాన్నా, రాజా మహేశ్వర్ దయాల్ గార్లు ఒక ప్రకటన చేశారు.

పై నమ్మకంతో హిందూ మహాసభా కమిటీవారు మహాత్మాగాంధీగారినీ, నిర్బంధంలో వున్న తదితర కాంగ్రెసు నాయకులనూ సందర్శించి మాట్లాడటానికి భారతప్రభుత్వంవారి అనుమతిని కోరారు. నిన్నటిదినము శ్యామప్రసాద్ ముఖర్జీ జిన్నాసాహేబుతో దీర్ఘసంభాషణలు జరిపిన వెనువెంటనే కాంగ్రెసు నాయకులతో మహాసభవారు సంభాషణలు సాగించవలెనని నిర్ణయము గమనించవలసిన విషయము.

అక్టోబరు 1 వేదిఇక్కడ సమావేశంకాబోయే హిందూమహాసభ వర్కింగు కమిటీ ఇప్పట్నుంచి అప్పటివరకు ఈసందర్భంలో జరగబోయేయావద్విషయాలను చర్చిస్తుంది. రాజా మహేశ్వరదయాల్ గారు బొంబాయివెళ్లుతున్నారు. ప్రభుత్వంవారు అనుమతి ఇచ్చేట్టయితే అక్కడినుంచి యితర నాయకులతో కలిసి కాంగ్రెసునాయకులను సంతర్పిస్తారు. ఇండియన్ వాణిజ్య పారిశ్రామిక సంస్థల ఫెడరేషన్‌వారితో హిందు మహాసభవారు నేడు సంప్రదించారు.

హిందుమహాసభానాయకుల ప్రకటన

హిందు మహాసభానాయకులైన డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, మూంజే, ఛటర్జీ ప్రభృతులు చేసిన ప్రకటనలో యిలా ఉంది. "హిందూ మహాసభయొక్క నిర్ణయము వివిధ రాజకీయపక్షములవారిచే సుముఖంగా స్వీకరించబడటం బట్టి బ్రిటిషుప్రభుత్వంవారు ప్రతిష్టంభనను పరిష్కరించటానికి వెంటనే తగినప్రయత్నం చేయవలసిందిగా మేము కోరుతున్నాము. వివిధ రాజకీయపక్షములతో మేము కలుగజేసుకున్న పరిచయ ఫలితంగా ఒక్క విషయము అసందిగ్ధంగా స్పష్టమైంది. అదేమంటే, భారతదేశము స్వతంత్రదేశముగా ప్రకటించటము శీఘ్రమే తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించటమూ అనే ఈ రెండు ఆశయాలు అన్నిపక్షములు కోరేటువంటి జాతీయాశయాలు మా ప్రయత్నములను బలపరచుచున్నవారు బాధ్యతాయుతులైన రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు, ప్రస్తుత రాజ్యాంగ నిర్మాణాన్ని నిర్వహించటంతో బ్రిటిషుప్రభుత్వానికి తోడ్పడుతున్నవారు. మేము సూచించిన పరిష్కార మార్గాన్ని బెంగాలు సింధు ప్రధానామాత్యులిద్దరు బలపరుస్తూన్నారు. పంజాబు ప్రధాని తన సానుభూతిని తెలియచేశాడు. సిక్కుసంఘ నాయకులు మాతో చేరారు. ఆజాద్ ముస్లిం మహాసభాధ్యక్షుడు, అఖిలభారత మో, లోకకళ్యాణార్థమై ఫాసిజాన్ని నిర్మూలం చెయ్యాలని మే మంగీకరిస్తున్నాము

ఫాసిస్టుపద్ధతులననుసరించి కోట్లకొలది భారతీయులను బలప్రయోగంచేత పరిపాలించవలదనీ, భారతజాతీయాశయాలను తృప్తిపరచి భారతస్వాతంత్ర్యాన్ని అంగీకరించవలసిందనీ, మానవత్వం పేరిట బ్రిటిషుప్రభుత్వాన్ని అడుగుతున్నాము. దౌర్జన్యంవల్ల దౌర్జన్యమే జరిస్తుంది. అందువల్ల మిత్రరాజ్యముల ఉద్యమానికి భంగం వాటిల్లుతుంది. ఇంగ్లండు ఇండియాల శత్రువులకే ఉపకరిస్తుంది.

మా ఉద్యమానికి ప్రజాభిప్రాయం సమకూర్చుటానికి మేము అన్నిపక్షములతోను పరిచయమును ఏర్పరచుకొన్నాము. ముస్లిములీగుతో సహా. ఇప్పుడు ఇక మహాత్మాగాంధీని, ఇతర కాంగ్రెసు నాయకులనుచూచి సంభాషించవలసిన సమయమురచ్చింది. దేశీయమైన కర్తవ్యం ముందర ప్రతిష్టఅడ్డుగాదని మా నమ్మకం. దేశంలో అన్ని పక్షములవారు భారత స్వాతంత్ర్య ప్రకటనకు సత్వరజాతీయ ప్రభుత్వనిర్మాణానికి తీవ్రమైన ఆందోళన జరపవలెనని మేము ఆశిస్తూ ఉన్నాము. వాటివల్లనే ఉమ్మడి శత్రువును ఓడించటానికి సాధ్యమవుతుంది.

మద్రాసు హైకోర్టు

మద్రాసు, సెప్టెంబరు 15:—

సెలవుల అనంతరం మద్రాసు హైకోర్టు నేడు తిరిగి జార్జిటవునులోని భవనములందు ప్రారంభమైనది.

అమెరికాలో ప్రచారం

భారత ప్రభుత్వం వైఖరి

ప్రతిపక్షాభిప్రాయములు వంపరు

అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14.—

ఈ ఉదయం భారతశాసనసభలో విదేశాంగ కార్యదర్శి కేరోగారు కె. సి. నియోగిగారడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పుతూ అమెరికాలో ఉన్న ఇండియా యేజెంటు జెనరలు వాషింగ్టనులోని బ్రిటిషుమంత్రి కార్యాలయంతో గలసి పనిచేయుచున్నదని చెప్పిరి. సర్ గిరిజాశంకర బాజపాయిగారు చేసినపనిలో ప్రచారము, ప్రచురణ అంగీకరించిన అంశాలు. ఇరుయాలంగా అమెరికా ఇండియాలమధ్య సద్భావం యేర్పడేటట్లు చేయాలని ఉద్దేశించిరి. సర్ గిరిజా, వారి ప్రచురణశాఖాధికారి అమెరికా పత్రికలలో నెప్పుడును సంబంధం కలిగి ఉందురు. అమెరికాలో ప్రచారం యేవిధంగా చేయవలెనో భారతప్రభుత్వం యేజెంటు జెనరలకు యెప్పటికప్పుడు ఉత్తరువులు పంపుచుండును. అక్కడ ప్రచారం మూలంగా యెటువంటి ఫలితాలు గలుగుతున్నయ్యో అయనగూడా భారతప్రభుత్వమువకు తెలియజేయుచుండును.

దీనిపై కొన్ని ప్రశ్నలకు కేరోగారు సమాధానంచెపుతూ భారతదేశంలో యిప్పుడేర్పడ్డ రాజకీయపరిస్థితిని గురించి గూడా యేవిధంగా ప్రచారంజేయాలో యేజెంటు జెనరలకు ఉత్తరువులను పంపుతున్నట్లు చెప్పిరి. అమెరికాకు యీ దేశంగంచివంటే వార్తలను తీవ్రంగా పరిశోధించి పంపుతున్నట్లు యీ దేశంలోని అమెరికను విలేఖరులు ఫిర్యాదుచేసినట్లు తమకు దెలియదనిరి. అయితే యీ దేశంలో ప్రతిపక్షమువారి అభిప్రాయములను అమెరికాకుపంపజాలమని వారు చెప్పిరి. ఆపనిని చేయుటకు యీ దేశంలో యెందరో అమెరికను విలేఖరులున్నారు. (ఆ. ప్రె)

రాష్ట్రీయప్రభుత్వ ఋణములు

1955 సం॥ 3% ఋణములు

మద్రాసు ప్రభుత్వము రు. 125 లక్షలు-జారీచేయు వెల రు. 97/8% చొప్పున

బొంబాయి ప్రభుత్వము రు. 350 లక్షలు-జారీచేయు వెల రు. 98/8% ,,

పంజాబు ప్రభుత్వము రు. 250 లక్షలు-జారీచేయు వెల రు. 97/-% ,,

మధ్యపరగణాలు,

బీరార్ ప్రభుత్వము రు. 50 లక్షలు-జారీచేయు వెల రు 97-/% ,,

ప్రతి ఋణమునకును ది 18-9-1942 నుంచి వడ్డీ ఇవ్వబడును

ఒకదినము మాత్రమే, అనగా ది 18-9-42 శుక్రవారం మాత్రమే ఋణములు తీసికొనబడును. అదినము నంబెవ్వడైనను, చందాలు, జారీచేసిన ప్రతి ఋణముల మొత్తమునకు యించుమించు వచ్చినవెంటనే, ఋణము తీసికొనుట ఆపివేయబడును.

చందాలు రొక్కముగాగని, చెక్కులుగాగాని తీసికొనబడును.

పై తెల్పిన నాలుగు ఋణములకును దరఖాస్తులు ఉదయం 10 గంటల (స్టాండర్డు టైము) నుండి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద తీసుకొనబడును.

ఏ ప్రత్యేకరాష్ట్ర ప్రభుత్వపు ఋణములకుగాని దరఖాస్తులు ఆ రాష్ట్రమునందలి ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలవద్దకూడ తీసికొనబడును.

చందాలు ఏ ఋణమునకుగాని, ఋణములకుగాని ఋణమొత్తములకు మించివచ్చునో చందాదారులకు అలాటుమెంటు దామాయిషాగా ఇవ్వబడును.

మరా:— ఋణమొత్తమును మించి చందాలు వచ్చుసందర్భమున రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ ఆఫీసులవద్ద దరఖాస్తుచేసిన చందాదారులకు వారి క్యాష్ రిసిప్టులను ఇచ్చేటటువంటి ఋణములకుగాని ఇంతకు తక్కువ విలువకుగాని జారీచేయబడి పూర్తిగా చందాచేయబడనందున ఇతరఋణములకు ట్రాన్స్ఫరు చేసుకొనవలసినవారుండుదురు. అయితే ఇందుకుగాను వారు ఋణదరఖాస్తులతోనే ఈ స్పెషల్ అప్లికేషన్ ఫారంను కూడా పూర్తిజేసి ఇవ్వవలెను. ఈ స్పెషల్ దరఖాస్తుఫారములు పైన తెల్పిన రిజర్వుబ్యాంకు ఆఫీసులలో దొరకును.

నోటిఫికేషనుల కాపీలును, ఆప్లికేషనుఫారముయొక్క కాపీలును రాష్ట్రీయప్రభుత్వము (ల) యొక్క ఆర్థికస్థితిని తెల్పు ప్రభుత్వప్రకటనతో సహా ఏ రిసీవింగు ఆఫీసునందయినను దొరకును.

ఇందు ముస్లిములకు నిమేషం ఉండగలదు.

రాష్ట్రస్థితి

తిరుచినాపల్లిజిల్లా మేటుపాళ్యంలో కొందరు పోలీసు వారిపైబడి అరెస్టుచేసిన వారిని విడుదలచేసిరి.

ఉత్తరార్కాటులో రెండు ఫారెస్టుబంగళాలు, ఒక యిల్లు తగలబెట్టారు. పోస్టులు, హైస్కూలులో కొంతభాగం తగలబెట్టిరి.

కడపజిల్లాలో ఒక పోస్టులు రన్నరును దోపిడిచేసి టపాసంచిని కాల్చిరి.

దక్షిణకనడా కాసరగోడుజిల్లా మనసబుకోర్టువద్ద పికెటింగులో 6 గురిని అరెస్టు చేసిరి.

WANTED

CANDIDATES for Station-Master and Signaller's Course Rs. 95, contains Scholarship, free lodging, charges and railway fare terms. Send 0-2-0 stamps DIRECTOR, All-India Railway Routine Training Institute, Delhi.

WANTED a Telugu Trained Secondary-Grade Teacher. Apply stating minimum salary required to THE MANAGER, St. Antony's Higher Elemenary School, Adoni.

కావలెను

ఆర్. యం. పి. ల ఉద్యోగాలకు

యోగ్యతలుగల యల్. యం. పి. ల నుండి 30-9-42 తేదీవరకు దరఖాస్తులు కావాలి. సంవత్సరమునకు మామూలుగా రూ 500 లు సబ్‌సిడీ యివ్వబడును. దరఖాస్తులు పంపుకొనే అడ్రెసు:-ప్రెసిడెంటు, జిల్లాబోర్డు, విశాఖపట్టణం.

గుంటూరు డిస్ట్రిక్టుబోర్డు, గుంటూరు

మాచెర్ల బోర్డు యిండస్ట్రియల్ స్కూలుకు సెలకు రు 30-2/1-50 ల జీతంమీద చాపలు అల్లేపని నేర్పటానికి తెలుగు తెలిసివుండి, అర్హతలు వున్నవారు కావాలి. వయస్సు, కులం, అర్హతలు తెలుపుతూ దరఖాస్తులు యోగ్యతాపత్రాలతో సహా వారు 30-9-1942 లోగా చేరేటట్లు పంపుకోవచ్చును.

స్పెషల్ ఆఫీసరు,
డిస్ట్రిక్టుబోర్డు, గుంటూరు.

దిగువ తెలిపిన ఉద్యోగాలకు దరఖాస్తులు కావాలి.

(1) కార్పొరేషన్ యెలిమెంటరీ స్కూళ్లకు హెడ్మాస్టర్లు. జీతం స్కేలు రు. 45-1½-60. అభ్యర్థులు బి.ఏ.ఎల్. టీలు గాని దానికి సమానమైన రికగ్నైజ్డ్ యూనివర్సిటీ డిగ్రీలుఉన్నవారుగాని అయివుండాలి.

(2) కార్పొరేషన్ మహమ్మదీయ యెలిమెంటరీ స్కూళ్లకు అసిస్టెంటులు. జీతం స్కేలు రు. 35-2/2-55. అభ్యర్థులు ఎల్ టీలు గాని, ఉర్దూలో బోధింపగలిగే సెకండరీ గ్రేడు లేయిన్డు మహమ్మదీయ టీచర్లు గాని అయివుండాలి.

దరఖాస్తులలో వారి విద్యార్హతలూ, వయస్సు, జేకేయు భాషల్లో బోధింప గలిగే శక్తి, కులమూ, యేదైనా లోగడ అనుభవం, మొదలైన వివరాలు తెలియపరచాలి. దరఖాస్తులు, ఒకరూపాయ ప్రవేశం రుసుముతో సహా, 25-9-1942 తేదీలోగా, మద్రాసు కార్పొరేషన్ యెడుకేషనల్ ఆఫీసరుగారికి చేరేలాగు పంపాలి.

మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ మద్రాసు 10-9-42 } బి. పుల్లారెడ్డి, కమీషనరు.

ఏజంట్లు కావలెను

"కృషి" మాసపత్రికకు అన్ని హోట్లా ఏజంట్లు (డిపోజిట్టు పెట్టగలవారు మాత్రమే) కావలెను. ఆంధ్రదేశాన కంతటికీ "పారిశ్రామిక వాణిజ్య వైజ్ఞానిక" పత్రిక ఇది వక్కటే. మాదిరి కాపీకి 4 అణా స్టాంపులు పంపాలి. సం॥ చందా రు. 3/ "కృషి" పత్రిక, అనకాపల్లి, (తూ॥ గో॥.)

ఏనుగుల అమ్మకము

మద్రాసు ఫారెస్టుడిపార్టుమెంటు

తాలూకు సుమారు పది గర్భమైంటు ఏనుగులు ది 1942 సం॥ సెప్టెంబరు 30-వ తేదీ బుధవారంనాడు, నీలంబూరు (సౌత్ మలబారు) నందు బహిరంగ యేలమునందు అమ్మబడును. వివరములకు:—కన్‌సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, ఉదకమండలం పర్కిలు, ఉదకమండలం, చెన్నరాజధాని."

అమ్మకము

జిన్నింగు ఫ్యాక్టరి వేలము అమ్మకం

జిన్నింగు ఫ్యాక్టరీ — 10 డబుల్ రోలర్ జిన్స్: యింజన్, బాయిలరు, పూర్తిగా లాండ్ షెడ్డుతో 1942 సెప్టెంబరు 20 వ తేదీ వేలము వేయబడును. కావలసినవారు వచ్చి పాట పాడుకొనవచ్చును. శ్రీ కన్యకాపరమేశ్వరీ జిన్నింగ్ ఫ్యాక్టరీ, గోష్పాడ్, సల్వేల్ తాలూకా, కర్నూలు జిల్లా.

—: చర్చా సబ్బులు :—

ఆంధ్రుల అభ్యున్నతికి మూలకారణం అంధ్రులకు ప్రియమైన సబ్బులు.

ఇందులో ప్రాధ్యాన్యత ఇతర దేశీయాద్రవరకములైన వస్తువులుగాని చేరలేదు.

ఆంధ్ర { సినిమా తారలచేతను, రేడియో తారలచేతను

పేరుగాంచిన సబ్బులు.

వివరములకు: సౌత్ యిండియన్ సోప్ వర్క్సు
వి. టి. మదరాసు.

గంటలపంచాంగం

దిత్రభాను సం॥ భాద్రపద శు॥ షష్ఠి 1942 సం॥ సెప్టెంబరు 16 బుధవారం

బు॥ మ ప 1-37 అనూ రా 10-39 వర్జ్యం రా 3-55 మొ 5-25 శు.

శు॥ సప్తమి సెప్టెంబరు 17 గురువారం

బు॥ ద ప 11-22 జ్యేష్ఠ రా 9-4 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ సెప్టెంబరు 15 తేది మంగళవారము

అమెరికాలో ప్రచారము

అమెరికాయందు, భారతజాతీయోద్యమముపై బ్రిటిషుప్రభుత్వముచే సాగింపబడుచున్న దుష్ప్రచారమును గురించి తెలియవలెనని నచో భారతశాసనసభయందు నిన్నటిదినమున ప్రభుత్వ విదేశాంగకార్యదర్శి యగు కారోగారు, కె. సి. నియోగీగారిప్రశ్న కొసగిన సమాధానములు చాలవరకు తోడ్పడగలవు. "ఇటీవల జరకును, భారతప్రభుత్వమువారు ఇతరస్వతంత్రదేశములలో స్వంతముగ "ఏజెంటు"లను నియమించుకొను పద్ధతి లేదు. ఆ దేశములలో తమకు కావలసిన పనులను బ్రిటిషురాయబార కార్యాలయముల ద్వారానే జరుపుకొనుచుండిరి. ఇటీవల నాపద్ధతినవదలి భారత ప్రభుత్వము అమెరికా సంయుక్తరాష్ట్రములలో ఏజెంటు - జెనరలును నియమించినపుడు, భారతదేశపు హోదా ఇదివరకుకంటె హెచ్చింపబడిన దనియు, ఇండియా అధినివేశ ప్రతిపత్తిని సమీపించుచున్న దనుటకు ఇదియొక నిదర్శనమనియు ఆంగ్ల నాయకులలో చాలమంది ప్రసంగించియుండిరి. కాని, అది యంతయు పైమెరుగులే గాని నిజముగ నీపదవి, అమెరికాయందు బ్రిటిషు ప్రభుత్వమునకు ప్రచార కార్యాలయముగ నుపకరించుటకు మాత్రమే ఉద్దేశింపబడె ననియు, కారోగారి సమాధానములవలన దెలియవచ్చును."

అమెరికా సంయుక్తరాష్ట్రములలో ఇండియా ఏజెంటు-జనరలుగ నున్న సర్ గిరిజాశంకర బాజ్‌పాయిగారి కార్యాలయము, అచటి బ్రిటిషు రాయబారి కార్యాలయమునకు అనుబంధముగ నుండు ననియు, అమెరికాలో ఇండియా సమస్యల గురించి ప్రచార మొనర్చుటయు, ఉభయ దేశములకును "పరస్పరసద్భావము"ను పెంపొందించుట అతని ప్రధాన మగు విధులలో నొకటియనియు, అత డేయేవిధముల ప్రచార మొనర్పవలెనో భారత ప్రభుత్వమువా రెప్పటికప్పుడు ఆతనికి దెలుపుచుందురనియు కారోగారు నుడివిరి. ప్రస్తుత రాజకీయప్రతిష్టంభనను గురించి ఏవిధముగ ప్రచార మొనర్పవలెనో తెలుపుచు ఉత్తరువుల సంపితిమనికూడ కారోగారంగీకరించిరి. బాజ్‌పాయిగారును, ఆతని సిబ్బందియు, భారతజాతీయోద్యమమునకు ప్రతికూలముగ నిపుడు అమెరికాయందు గావించుచున్న ప్రచారము, కారోగారి సమాధానముల వినినపిమ్మట నెవరికిని ఆశ్చర్యము గల్గింపదు. భారత ప్రభుత్వమున, భారతీయ సభ్యులు యెంతమంది యున్నను, రాజప్రతినిధియును ఆతని కార్యవర్గమును ఇంకను భారతమంత్రికిని అతని ద్వారా బ్రిటిషుప్రభుత్వమునకును బాధ్యులు. భారతమంత్రిద్వారా బ్రిటిషుప్రభుత్వ మొసగు ఉత్తరువులనే, వారు నిర్ణయించు విధానములనే అనుసరింపవలసి యున్నది. అందుచే, అమెరికాయందలి ఇండియా ఏజెంటు - జనరలు, బ్రిటిషుప్రభుత్వము నిర్ణయించు ప్రచారమునే సాగించవలసియుండును. "అమెరికా—ఇండియాల మధ్య" పరస్పరసద్భావమును కలుగజేయుట" యనగా, బ్రిటిషుప్రభుత్వమీ దేశమున సాగించుచుండు పరిపాలనావిధానమును సమర్థించి ప్రచార మొనర్చుట యని వేరుగ చెప్పనక్కరలేదు. బ్రిటిషు ప్రభుత్వము, బహిరంగముగ తమ యేజెంటులతో ప్రచార మొనర్చుటకంటె, భారతదేశము పేరభారతీయులచేతనే ప్రచార మొనర్చజేసినచో, అమెరికాప్రజలకు ఆ ప్రచారమునందెక్కువ నమ్మకమేర్పడు ననుభావముతో అధికారులీపద్ధతి ననుసరించినటు లున్నది.

ఈ విధముగ బ్రిటిషుప్రభుత్వ ప్రచారముకొరకు భారతీయుల సొమ్మును వెచ్చించుటకంటె అన్యాయ ముండదు. అమెరికాయందలి ఏజెంటు నిజముగ భారతదేశమునకు ప్రాతినిధ్యము వహించుచున్నచో, భారతప్రభుత్వవిధానమును గురించి యేగాక, ప్రజల యొక్క వాంఛితములగురించి గూడ అమెరికాప్రజలకు సరిగ దెలుపవలసియున్నది. కాని, ఈదేశము నందలి ప్రజాబాహుళ్యముయొక్క అభిప్రాయమును ఈఏజెంటుద్వారా అమెరికాప్రజలకు దెలియజేయుటకు అంగీకరింపనని కారోగారు స్పష్టముగ నిరాకరించిరి. కారోగారంతటితో నాగక అమెరికను పత్రికావిలేఖరు లీదేశమున చాలమంది యున్నారనియు వారాపనిని చేయవచ్చునని పల్కిరి. కాని ప్రభుత్వము వారు గూడ ఆ పత్రికావిలేఖరుల ద్వారా ప్రచారము సాగించుకొనుటతో నెందుకు తృప్తిపడరో దెలియకున్నది. పత్రికావిలేఖరులు పంపువార్తలు ప్రభుత్వము వారి "సెన్సారు"లచే ముందుగ అమోదింపబడవలసి యున్న దను విషయము కారోగారికి దెలియనిదిగాదు. సెన్సారుల పరిశీలన చాలా తీవ్రముగ నున్న దనియు, తాము పంపువార్తలు సరిగ తమ దేశమునకు చేరుటలేదనియు అమెరికను పత్రికా విలేఖరులు మొరపెట్టుచున్నారు. ప్రభుత్వమువారవలంబించుచున్న ఈపద్ధతులవలన ఈ దేశపు వ్యవహార పరిస్థితులగురించి—ప్రజలచే సత్యముగ పరిగణింపబడు విషయములు—అమెరికాకుగాని ఇతర మిత్రదేశములకు చేరకుండ నిరోధింపబడుచున్నవి. బ్రిటిషు అధికార వర్గమువారి ప్రచారము మాత్రము విజృంభింపజేయబడుచున్నది.

భారతమంత్రి సలహాదారులలో నొకరగు దివా॥ ఎస్. ఇ. రంగనాథంగారు గూడ అమెరికాలో ప్రచారము కొరకు బయలుదేరుచున్నటుల ప్రకటింపబడెను. తానచట నాల్గు నెలలకాలము సభలలో ఉపన్యసింపదలచితి ననియు, అపుడు, ఈ దేశమునందలి భారతక్రైస్తవులు, నిమ్నజాతులు, మొదలగు అల్పసంఖ్యాకవర్గముల తరపున, వారి యభిప్రాయములను అమెరికను ప్రజలయెదుట నుంచెదన"నియు రంగనాథంగారు వెల్లడించిరి. రంగనాథంగారు, తన ఉద్యోగహోదాలో బ్రిటిషు ప్రభుత్వము తరపున ప్రచార మొనర్చుటకు వెళ్లుచుంటి నని చెప్పుకొనుచో నెవరునుఆక్షేపింపరు. ఈ దేశమునందలి అల్పసంఖ్యాకవర్గముల తరపున ప్రసంగించుచుంటి నని వారు తెలుపుటకంటె అసత్యపూరిత మగు సాహస ముండదు. తమ తరపున మాటలాడవలసిన దని, నిమ్నజాతులు గాని, క్రైస్తవసంఘములు గాని, మరేయితర అల్పసంఖ్యాకవర్గము గాని వీరి కెపుడును యెట్టి అధికారము నొసగి యుండలేదు. ఈ విధముగ బ్రిటిషు ప్రేరణచే అమెరికాలో ప్రచార మొనర్చుటకు జను "భారతీయ ప్రముఖులు" బురఖాలను వదలి తమ నిజస్వరూపములతో వ్యవహరించుట వారికిని గౌరవప్రదము. వారిపుడు మాతృదేశము నెడల ద్రోహ మొనర్చుచుండిరను నిందను గూడ తప్పించుకొనగల్గుదురు.

విపరీత సైనికనష్టమునకు హిట్లరు విస్మయము

స్టాలిన్గ్రాడు రంగమునకు క్రొత్తసేనాని పంపబడునా?

నగరమునకు దక్షిణమున యుద్ధ మతిభీకరముగా సాగుచున్నది

లెనిన్గ్రాడు రంగంలో రష్యను విజయము

మాస్కో, సెప్టెంబరు 14:—

దక్షిణపు వైపునుండి స్టాలిన్‌గ్రాడు నగర ద్వారములను జర్మనులు భేదింపజూచుచున్నారు.

'నగరమింకను పిడికిలిలో చిక్కలేదు'

—జర్మను ప్రకటన

స్టాకుహోం, సెప్టెంబరు 14:—

దక్షిణదిశగా స్టాలిన్గ్రాడు నగరమును కొలది టాంకుదళములు తమవి ప్రవేశింపగలిగెనని జర్మనులు ప్రకటించిరి. 'నగరమును త్రేలికొనలతో పట్టుకొన్నాముగాని ఇంకను మా పిడికిలిలో చిక్కలేదని వారు తెలుపుచున్నారు.

నగరము పట్టువదుట సులభము అని తలపరాదని జర్మను అధికారులు జర్మను ప్రజలను హెచ్చరించుచున్నారు. ఏలననగా నగర విస్తీర్ణము 25 మైళ్లు, ప్రతి ఇంటిలోను రష్యను సైనికులు కలరు. ఏ యిల్లు చూచిన అయిల్లు ఆయుధములతోను సైనికులతోను నిండి ఒక చిన్నకోటవలెనున్నది. జర్మను అధికారు లిట్లు చెప్పిరి:—"పిచ్చికుక్కలవలె ఒడలు తెలియని వీరావేశముతో పోరుచున్న రష్యను సేనలకన్న గూడ మనకు గొప్ప ఆటంకము, దుర్భేద్యమగు రీతిగానున్న నగర నిర్మాణ విధానము."

యుద్ధ స్థితి

యుద్ధము భయంకరముగానున్న దక్షిణపువైపున, జర్మనుల లక్ష్యము 2 ముఖ్యమైన కొండలు. ఇచ్చట నగరమునకు అపాయము చాలా యెక్కువైనది.

నగరమునకు సూటిగా పడమర జర్మనులు కొన్ని కష్టములకు గురియగుచున్నారు.

నగరమునకు త్తరమున మాత్రము రష్యనులు సలుపుచున్న భీకరమగు దాడులు శత్రువుకు పెద్ద సమస్యగా ఏర్పడినది. ఇచ్చట వాల్గానదివరకు త్రోసుకొనివచ్చిన శత్రుసేనలు అవస్థల పాలగుచున్నవి. కొంచెమువెనుకకుపోయిన వాల్గానదిలోపడు స్థితిలో నుండి సరిగా వాల్గానదిబడ్డున నిలచి పోరుచున్నను రష్యనులదే పైచేయి యగుచున్నది.

స్టాలిన్గ్రాడువంకకు జర్మనుసేనలు విశేషనష్టమునకుతోర్చి అడుగడుగుగా ముందుకువచ్చినవి. కడచిన మంగళవారమునుండి ప్రతిరోజు జర్మనుల సైనికనష్టము అదివరకు కన్న 12 వేలు పెరిగినది.

నగరద్వారములవద్ద పోరాటము

మాస్కో, సెప్టెంబరు 14:—

నగర ద్వారములవద్ద పోరు సాగుచున్నదనియు, ఉభయపక్షముల సైన్యములలో ఏదో ఒకటి నిర్మూలమగువరకు ఆ పోరు ముగియదనియు రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాసెను.

రష్యను ప్రకటన

రష్యను ప్రకటనలో ఈ క్రిందివిశేషములు కలవు:—

"స్టాలిన్గ్రాడుకు సూటిగా పడమర చాలా జర్మనుదాడులు మరలింపబడినవి. ఒక రుమేనియనుపటాలము సర్వనాశనమయ్యెను. ఒకచోట శత్రువు రష్యనుసేనలలో సందుచేసికొనెను కాని రష్యనులా సందును కప్పివేయగలిగిరి.

దక్షిణమున క్రొత్త జర్మనుసేనలు క్రొత్త విమానముల సహాయముతో ప్రత్యక్షమయ్యెను. వాటిని నిలువరించుట రష్యనుల ముఖ్య ప్రయత్నమైయున్నది.

ఉత్తరమున రెండు శత్రుదాడులు విఫలరహితమయ్యెను.

సైనికనష్టమునకు హిట్లరు విస్మయము

న్యూయార్కు, సెప్టెంబరు 14:—

స్టాలిన్గ్రాడు రంగంలో ఏర్పడిన జర్మను సైనిక నష్టమునకు హెడరి హిట్లరు అచ్చట జర్మను సేనానిగా నున్న వాన్ బాకుగారిని తన వద్దకు పిలిపించెనేయు వాన్ బాకుగారి బదులు తన ప్రధాన సేనాధికారి యగు వాన్ కీటలుగారిని స్టాలిన్‌గ్రాడురంగములో నాయకత్వము వహించుటకై పంపుననియు న్యూయార్కు టైమ్సు పత్రికకు వార్త వచ్చినది. మలేరియా జ్వరమునకై రామెలు జర్మనీలో చికిత్స పొందుచున్నాడని ప్రకటించిన ఇటాలియను అధికారులు ఇప్పుడు వాన్ బాకుగారిని గురించి వెలువడిన పై వార్తను ధ్రువపరచుచున్నారు.

లెనిన్గ్రాడు రంగం

మాస్కో, సెప్టెంబరు 14:—

లెనిన్గ్రాడు రంగంలో సేవ్యావినో పట్టణముయొక్క వెలుపలి రక్షణశ్రేణులను భేదించిన రష్యను లిప్పుడు ద్వితీయ రక్షణశ్రేణినిగూడ భేదించినట్లు వార్త వచ్చినది. రెండు స్థలములనుండి జర్మనులను వెడలగొట్టగలిగినట్లు రష్యను ప్రకటనలో కలదు.

ఈ పట్టణమువద్ద శత్రువు నిర్మించిన రక్షణలు అద్భుతము. వాటిని నమ్మియే తనకు భయము లేదనుకొనెను. పట్టణమునకు పోవు దారిపొడుగునను సైనికులతోను ఆయుధములతోను నిండియున్న వందలకొలది మందిరములు, ప్రతి 400 గజముల కొకచోట పట్టణమార్గమున కిరుప్రక్కలను కందకముల శ్రేణులుకలవు. మార్గము మీదుగాపోవు రష్యను సేనపైన జర్మనులు కందకములలోనుండి రెండు ప్రక్కలనుండి మరఫిరంగులు ప్రేల్చుటకు వీలుగానుండును. అదికాక మార్గము రొంపితో నిండియున్నది. ఐనప్పటికిని రష్యనులు బురదనేలపైన వృక్షములనుకూల్చి వాటిపైనడచి దారిచేసికొనిరి. వీరటిపనగానే ఫిరంగుల పంక్తులతో అకస్మాత్తుగా శత్రువుపైబడి విజయము సంపాదించిరి. పట్టణమువంకకు ఇంకను క్రొత్త రష్యనుసేనలు నడచుచున్నవి.

శత్రువు ఒకచోట రష్యనులపై భీకరముగా దాడిగావించి తర్వాత ఇంకొకచోట పెద్దతిరుగుదాడి గావించెను, కాని రెండిటికిని రష్యనులు తగినరీతిగా జవాబు చెప్పగలిగిరి. లెనిన్గ్రాడుపై 28 శత్రువిమానములు రెండు రోజులలో కూల్చబడెను.

కాకసస్సు రంగం

కాకసస్సు పడమటిభాగమున కాకసస్సు పర్వతములను కనుమలద్వారా దాటి నల్లసముద్రతీరమును చేరుకొనుటకు శత్రువు విశేషప్రయత్నమొనరించుచున్నాడు ఒకకనుమ మొదట శత్రువు వశమయ్యెను గాని తర్వాత రష్యనుసేనలు కూడుకొని శత్రువును 4 మైళ్లదూరము తరిమివేసినవి. నాలుగు వైపులనుండి రష్యనుల ఫిరంగిగుండ్లు మీదవచ్చిపడుటవల్ల జర్మనులు నిలువజాలక పోయిరి.

కాకసస్సు తూర్పు భాగంలో మధ్యకాకసస్ ప్రదేశంలో టెరెకునదిని దాటి నది దక్షిణతీరమున నివాసమేర్పరచుకొన్న జర్మను సేనతో పోరు కొనసాగెను. ఒక, శత్రుపటాలము సర్వనాశన మయ్యెను కాని తర్వాత జర్మనుటాంకులు నదిని దాటి భీషణముగా విజృంభించుటవల్ల తాము కొంచెము వెనుకకు తగ్గవలసి వచ్చెనని రష్యను ప్రకటనలో కలదు.

సాలమన్ దీవులు

శత్రుసంరంభ సూచనలు

గొప్ప యుద్ధములు జరుగవచ్చును

లండను, సెప్టెంబరు 15:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాసెను:—

"అమెరికను లాక్రమించిన సాలమన్ దీవులను తిరిగి పట్టుకొనుటకుగాను జపానువారు గొప్ప సన్నాహములు చేయుచున్నారు. త్వరలో సముద్రముమీదను ఆకాశములోను నేలమీదను గొప్ప యుద్ధములు జరుగగలవు. రానున్న కొలదివారములలో జరుగు ఈ యుద్ధముల ఫలితము ప్రపంచ సంగ్రామము యొక్క గోరడిని నిర్ణయింపగలిగియుండును. కడచిన నెల ఆఖరునసే జపానువారును మిత్రమండలివారును ఇచ్చట గొప్పసేనలను కేంద్రీయంచిరి. కాని పెద్దయెత్తున పోరాటము జరుగలేదు.

శత్రువుకు వైమానికుల లోటు

ఇటీవల ఇచ్చటజరిగిన పోరాటములో ఒక్కవిషయమువిదితమైనది. ఇప్పుడుజపాను కాకాదళమునకు సంబంధించినవైమానికులంత ప్రతిభాశాలురుగా లేరు. కారణము, కోరల్ సిద్ధ్వీ నౌకాయుద్ధములలో ఇట్టి శత్రువైమానికులు అనుభవశాలులు 500 మంది గతించిరి ఇప్పుడమెరికను వైమానికులు శత్రువైమానికులను చెల్లాచెదరు గావింపగలుగుచున్నారు.

విపరీతమగు శత్రువిమాననష్టము

ఒక్కరోజులో సాలమన్ దీవులలో నూరు జపానువిమానములు కూలెను. అమెరికను విమానవాహక నౌకలనుండి బయలుదేరిన మరి 80 జపాను విమానాలలో 71 నాశనమైనవి.

గూడాల్‌కనారు విమానాశ్రయమునుండి బయలుదేరిన అమెరికను విమానములు 20 శత్రువిమానములను మట్టుపెట్టెను. జపానువారాక్రమించిన గిజో దీవిపై నిరంతరము విమానదాడులు సాగించుచున్నట్లు అమెరికను ప్రకటనలో కలదు.

న్యూగినీ

సాలమన్ దీవులు కాకసైబుతి పసిఫిక్ ప్రాంతంలో మరొక యుద్ధరంగమున్యూగినీ. ఓవెన్ స్టాన్లీపర్వతములు నుండి మోర్సుబీవంక శత్రుగమనము యథాస్థితిగానేయున్నది.

బూనాపై మిత్రమండలి విమానములు రెండుగంటలసేపు విడువకుండ 26 టన్నుల బాంబులు వర్షించెను. విమానాశ్రయములో నున్న 17 జపాను విమానములు బాంబుదెబ్బలకు తునలబడినవి.

శ్రీ రామకోటీశ్వర రావుగారి అరెస్టు

గుడివాడలో అరెస్టులు

(మా విలేఖరులవద్దనుండి)

నరసరావుపేట, సెప్టెంబరు 13:—

నేడు ఇండియా రక్షణచట్టము కింద మద్రాసు అసెంబ్లీ సభ్యులను త్రిజేణీ సంపాదకులను అగు శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావుగారిని అరెస్టుచేసి యిచట సబ్‌జైలునందుంచిరి. ఇంక అడ్వొకేట్లు కాసుల బ్రహ్మానందరెడ్డిగారిని, మల్లాది యజ్ఞనారాయణ శాస్త్రిగారినిన్ను, పత్రి అనంతరావుగారిని యీ ఉదయం అరెస్టుచేసి సబ్‌జైలులో నుంచిరి.

గుడివాడ, సెప్టెంబరు 15:—

ఆంధ్ర కాంగ్రెసు నాయకులలో నొకరైన దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారిని నిన్నరాత్రి గుడివాడకు 14 మైళ్లదూరములో నున్న పూడులో అరెస్టుచేశారు.

ఇతర రంగములు

వరోనెజు రంగంలో వరోనెజునదక్షిణమున ఒకచోట రష్యనులు శత్రువునుయుద్ధమునకు గంపిరి. 2 వేలమంది హంగేరియనులు మరణించిరి. 5 సాక్సు సాంగేరియనులను రష్యనులు తరిమివేసిరి.

చేరెంట్సు సముద్రతీరంలో ఒకచోట రష్యను నౌకాదళ సైనికులు దిగి చాలామంది జర్మనులను ఖైదీలను పట్టుకొనిరి. ఇందుకు సంబంధించిన వివరము లింకను తెలియలేదు. ఈమధ్యకాలంలో 10 వేల టన్నుల జర్మనునౌక మునిగెను.

జర్మను విమాన నష్టం

కడచిన వారంలో 415 జర్మను విమానములను 281 రష్యను విమానములను నష్టమయ్యెను.

నోటీసులు

గుంటూరు మునిసిపలు ఆఫీసులో

ది 24—9—42 తేది గురువారంరోజున నున్న, దినిమిలా రోజులలోనున్న ఉదయం 8-30 గంటలకు కమీషనరువారిచే యీక్రింది హక్కును బహిరంగముగా వేలం చేయబడును. పాటలో పాల్గొనదలచినవారు గుంటూరుజిల్లా గజెటు డిస్ట్రిక్టు 12-9-42 తేదిన గజెటు ఎక్స్ట్రాలో ప్రచురించబడిన వేలంనోటీసును చూచుకొనవచ్చును.

హక్కు వివరం

1—10—42 తేదినుండి 31—3—43 తేదివరకు మునిసిపలు కూరగాయల చేపల మార్కెట్లలో ఫీజులు అడ్డాలు వసూలుచేసికొను హక్కు.

గుంటూరుమునిసిపాలిటీ, గుంటూరు. 9-9-42. } ఎస్. కృష్ణయ్యచెట్టి, కమీషనరు.

నర్సారావుపేట డి॥ ము॥ కోర్టులో

ఏలూరు సబుకోర్టు ఫైలు O. S. 26/34, E. P. 851/41.

షిక్రీహోల్డర్సు, పిటీషనర్లు, ప్రతివాదులు:—

అల్లూరి సూరన్నగారు వగైరాలు.

యెదిరి

వాది, జడ్జిమెంటు డెట్టరు:—శ్రీ రాజా మల్రాజు వెంకటనరసింహారావు బహద్దరు జమీందారుగారు, నర్సారావుపేట.

గుంటూరు డి॥ నర్సారావుపేట

గ్రామములో వాదిగారి పేరుతో శ్రీ నరసింహ కాటన్ ప్రెస్సులో 150 షేర్లు పైశిక్రీ బాకీక్రింద షేరు 1-టికి రు 200 లు కిమ్మగు చొప్పున అయిదు షేర్లు కలసి ఒక్కొక్క లాటుగా వేలం వేయబడును.

వేలం వాయిదా ది 2-10-42.

Further Hearing ది 10-10-42.

నల్లపాటి వెంకట్రామయ్యచౌదరి, B. A., వకీలు.

టెండరు నోటీసు

కడపజిల్లాబోర్డులో కడప వేల్పుల రోడ్డు 44/5 మైలునుండి 47/8 వ మైలు వరకు (ఫ్లస్లీఘాటు) రిపేర్ల పనులకుగాను 24-9-42 తేది సాయంత్రము 3 గంటల లోపుగా టెండర్లు దాఖలుచేయవలయును. టెండరుఫారములు ఇంజనీరింగు ఆఫీసులలో ఇవ్వబడును. ఎస్టిమేటువగైరాలు జిల్లాబోర్డు ఇంజినీయరుగారి ఆఫీసులోకాని, లోకల్ ఫండు అసిస్టెంటు యింజనీయరుగారి ఆఫీసులోగాని లేక లోకల్ ఫండు ఓవర్‌సీయర్ ఆఫీసులోగాని చూడవచ్చును.

జిల్లాబోర్డు ఇంజినీయర్,
(ఇంచార్జి) కడప.

ప్రకటన

ఇండియాప్రభుత్వం

టెక్నికల్ ట్రెయినింగ్ స్కీము

సదరన్ సర్కిలులో వాక్ టెక్నికియన్ ట్రెయినింగ్ సెంటర్లకు, హాస్టల్ సూపరింటెండెంటులు, ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లుయొక్క కంపైండు ఉద్యోగాలకు దరఖాస్తులు కావాలి. దరఖాస్తుదారులు మంచి దేహపుష్టికల్గివుండాలి. హాస్టల్సుయొక్క మానేజిమెంటునంతా నిర్వహింపగలుగుతూ ఫిజికల్ ట్రెయినింగ్ క్లాసులను జరుపుతూ శిక్షణపొందేవారిశ్రేయస్సు చూచుకొంటూ వారిని అదుపులో వుంచగలగాలి. మిలిటరీ యూనిట్లలోను, యూనివర్సిటీ ట్రెయినింగ్ దళము మొదలగువాటిలోను పనిచేసినవారైతే మంచిది. సీనియర్ గ్రేడుకు రూ 80/- లు మొదలు రూ 125 లు, వరకూ జూనియర్ గ్రేడుకు రూ 50 లు మొదలు రూ 100 లు వరకూ జీతాలు యివ్వబడును. దరఖాస్తులు పూర్తి వివరాలతోను, యోగ్యతాపత్రాల నకళ్లతోను ది 1942 సం॥ సెప్టెంబరు 25-వ తేదీ లోపుగా దిగువ సంతకముచేసినవారికి చేరేలాగు పంపుకోవాలి.

ఎ. విశ్వనాథ్,
సీనియర్ రీజియనల్ యిన్‌స్పెక్టరు,
4, శేషాద్రిరోడ్, బెంగుళూరు.

పుస్తకములు

బుగవద్గీత - బైబిల్ - కొరాను	రూ. 4-0-0
మహాపురుషుల జీవితములు	,, 2-0-0
శ్రీ కృష్ణదైవవ్యవహారము	,, 2-0-0

మూడు ఒకేరొకనువారికి రు. 6-0-0 మూడిసి పోస్టేజి రు. 1-6-0 వేరు.

వి. వి. రత్నశర్మ, దుర్గాగ్రహారం, బెజవాడ.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి

వారి బొమ్మధములును, గ్రంథములును, అనుభూత బొమ్మధములును, లోకప్రసిద్ధములు. కావలసినవారు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారి స్టాకిస్టులు అందరివద్ద కూడ లభింపగలవు.

అజీర్ణమునకు
అన్నిరకములు
మరియు కడుపులోని
జబ్బులకు
హ్యూలెట్సుమిక్స్చరు
ఎంత వయస్సులో వైన
సేవించును.

HEWLETT'S MIXTURE

మంచి కెమిస్టుషాపులలోను 4 పౌన్సులు
మరియు 10 పౌన్సుల సీసాలలో దొరుకును.

అసమానమైన
రేడియం ఎమరి
RADIUM EMERY SUPERFINE QUALITY
రేడియం ఎమరీ
తగిన గ్రేడెడ్
గ్రెయినులలో 10, 12, 14, 16, 18, 20, 30, 00, 50, 60, 70, 80, 90, 120, 150 & 204 మెష్ సప్లయి చేయబడును. ఇది రైసుమిల్లులు, పిండిమరలు, ఎమరీ పేపరు, ఎమరీ సుడ్డ తయారు చేయుటకు, గ్రైండింగ్ పిల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆర్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రో ప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును. సోల్ ఏజంట్లు:—
ఆనంద బ్రదర్సు,
గోరి బిల్డింగ్ (మైసూరు సంస్థానం)
దినువచోట గూడ దొరకును.
సౌత్ ఇండియా కార్పొరేషను
(మద్రాస్) లిమిటెడ్,
ఎం మారి సీరయ్యవీధి, బెజవాడ.

సంభోగరత్నావళి (తెలుగు)
శుక్లనష్టము ధాతుక్షీణత ఇంద్రియ శుద్ధి రతిసమయము
ఇందు అరిశీ మన్మథులు అనుభవయోగ మూలు రూ॥ గ్రంథము 100 వేలేలు గలది.
స్త్రీసంభోగం దశవ్యవస్థం దీర్ఘకాల అనుభవ చికిత్సలు
పైపూతలు 1-0-0, పోస్టుఖర్చు రు. 0-7-0.
రాజవైద్య H. M. కమాలుద్దీన్,
కాకినాడనగరం (చిత్తూరుజిల్లా).

మనవి
సమస్త ఆయుర్వేద ఔషధములకు ఖ్యాతిగాంచిన నిలయం.
శ్రీ సంజీవిని
ఆయుర్వేద ఫార్మసి,
హెడ్ ఆఫీసు, ఫీమవరం పో॥గో॥ (రిజిష్టర్డు)
క్యాటలాగు ఉచితము.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసి
హెడ్డాఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
కేటలాగు ఉచితము.

Rs. 5000 REWARD


దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషములు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముప్పదినము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపుష్టత్వము సేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహౌషధరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిని.
గుణములేనిచో డబ్బు వాపసుచేయబడును. గంటలో వీర్యమును గట్టిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, త్రిఫలం సెంటెడ్ క్రీము రు. 3 సీసా (సైజ్ రూపాయలు)
Dr. A. S. Murthy, Chicacolo.

treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.

గుంటూరు జిల్లా కాం॥ కార్యాలయం సోదా

—(౫)—

కర్నూలు కమ్యూనిస్టులకు శిక్ష

ఆంధ్రదేశంలో అరెస్టులు శిక్షలు

(మా విలేఖరులవద్దనుండి)

తెనాలి, సెప్టెంబరు 13:—

గుంటూరుజిల్లా కాంగ్రెసుకార్యాలయమును, తెనాలి తాలూకా కాంగ్రెసుకార్యాలయమును తెనాలి పర్కిలో ఇనస్పెక్టరు ఆకునూరి వీరభద్రరావు, సబ్ఇనస్పెక్టరు కె. కోటీశ్వరరావునాయుడు గార్లు కిజర్వుదళముతో వచ్చి సోదా గావించి కొన్ని పుస్తకములు కాగితములను తీసికొని వెళ్లిరి. పైకార్యాలయములలో నిషేధించిన వేపీ కూడ కలదేమ తెలియుచున్నది.

తూములూరు

తెనాలి, సెప్టెంబరు 13:—

తెనాలి తాలూకా తూములూరు గ్రామంలో కాంగ్రెసు ప్రచారముజేయుచు నిషేధకరపత్రములు పంచిపెట్టినారని శ్రీ పెనుగొండ అంజనేయులు (తూములూరు) శ్రీ అసుతు రామిరెడ్డి (తూములూరు) శ్రీ మాతు కోటీశ్వరరావు (హనుమాన్లపాలెం) గార్లను తెనాలి పోలీసువారు అరెస్టు గావించి తెనాలికి తీసుకొనివచ్చి సబుజైలు నందుంచిరి.

బాపట్ల

సెప్టెంబరు 12:—ఒంగోలు అడిషనల్ సెషన్సుజడ్జి మాజిస్ట్రేటు జనాబ్ మహమ్మద్ అమీన్ అలీ ఆన్ సారి సాహేబ్ నిన్నటి రోజున బాపట్ల మఠాములో దేవరంపాడు కాపురస్థులు గుంటూరుజిల్లాబోర్డు మెంబరు శ్రీ సాగి విజయరామ రాజుగారిని డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు 38 క్లాజ్ 5 క్రింద 18 మాసముల కఠినశిక్ష విధించిరి. లోగడ శ్రీ రాజుగారికి విధింపబడిన శిక్ష ప్రస్తుతము అనుభవించుచున్న శిక్షలో కలిసిపోవునట్లు మాజిస్ట్రేటుగారి నిర్ణయించిరి.

ఇదివరలో శ్రీ రాజుగారికి ఐ. పి. సి. సెక్షను 143-447 ప్రకారము సాల్టు ఆక్టు 74 క్రింద డిఫెన్సు రూల్సు 38-(5) ప్రకారం రెండు సంవత్సరములు కఠినశిక్ష విధించబడెను. వారికి సి. క్లాసు నిచ్చిరి.

బాపట్ల స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు శ్రీ కె. కోటీశ్వరరావుగారు బాపట్లలో జరిగిన లూటీల సందర్భమున ఇంతవరకు కొత్తపల్లి యల్లమంద, తాడిశెట్టి చెంచు, తెడ్డు బాలకు, పండి సుబ్బారెడ్డి అను నల్గురిని ఐ. పి. సి. 147 క్రింద 3 మాసముల కఠిన శిక్ష 454, 380 క్రింద మరి ఆరుమాసములు కఠినశిక్షవిధించి ఏకముగ ఆరుమాసముల శిక్షను జడ్జిమెంటులో చెప్పిరి.

విశాఖపట్నం

సెప్టెంబరు 12- విశాఖపట్నం పురపాలక సంఘ సభ్యులను శ్రీ కొల్లూరు వీరభద్రరావుగారి కేసును నిన్న స్థానిక సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ. సి. వి. చలపతిమొదలియారుగారు విచారణ చేసి డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు 34 (6) (బి) అండ్ (సి) క్రింద 6 మాసములు కఠిన శిక్ష, 50) రూపాయలు జరిమానా విధించిరి. జరిమానాను చెల్లించనిపక్షమున మరిమూడుమాసముల కఠినశిక్ష విధించిరి. "బి" క్లాసు నొసంగిరి.

గుడివాడ

సెప్టెంబరు 12:—పామర్రు వాస్తవ్యులను ఇండియా రక్షణ చట్టము ననుసరించి అరెస్టుచేయబడిన శ్రీ నందిపాటి చలమారెడ్డి గారిని నిన్నటిదినం గుడివాడ సబుడివిజనల్ మేజిస్ట్రేటుగారు విచారించి 8 మాసముల కఠినశిక్షయు, నూరురూపాయలు జరిమానాను విధించిరి. జరిమానా చెల్లించనిచో మరి రెండుమాసములు శిక్ష.

కర్నూలు కమ్యూనిస్టులకు శిక్ష

కర్నూలు, సెప్టెంబరు 12:—

కర్నూలుజిల్లా కమ్యూనిస్టు పక్ష కార్యదర్శి యగు వి. బాపయ్యగారిపై తేబడిన కేసులను కర్నూలు సబ్ డివిజనలు మేజిస్ట్రేటుగారు నిన్న విచారించి తుదకు ఇండియా డిఫెన్సు రూల్సు 39 (6) 40 (4) క్రింద ఒక్కొక్క కేసునకు ఒక్కొక్క సం॥ము విడిక్షైదు విధిస్తూ రెండు శిక్షలు కలిపి అనుభవించునట్లు తీర్పు నిచ్చిరి. "సి" క్లాసులో నుంచునట్లుత్తరువు చేసిరి.

కర్నూలుజిల్లా కమ్యూనిస్టు పార్టీ ఆర్గనైజరు సి. పుల్లారెడ్డిగారిపై తేబడిన కేసును విచారించి యీ మేజిస్ట్రేటుగారే ఇండియా డిఫెన్సు రూల్సు 39 (6) క్రింద ఆరు మాసములు విడిక్షైదు విధించిరి. "సి" క్లాసు ఉత్తరువు జేసిరి.

నంద్యాల

నంద్యాల, సెప్టెంబరు 10:—ఇటీవలి కాంగ్రెసుఖైదులను శ్రీయుత గడ్డం సుబ్బారెడ్డి సత్రగారిని స్థానిక పోలీసువారు మంగళవారం రాత్రి ఇండియారక్షణచట్టముక్రింద అరెస్టుజేసి, యితని సబ్ జైలులో రిమాండునం దుంచియున్నారు.

చాపిరేవుల గ్రామవాస్తవ్యులను శ్రీయుత ఎర్రబోలు సుబ్బారెడ్డిగారును, పుసులూరు గ్రామవాస్తవ్యులను శ్రీయుత తెలుగుపిచ్చయ్యగారును, శ్రీరంగాపురం గ్రామవాస్తవ్యులను శ్రీయుత సుబ్బరాసంగరావుగారిని పోలీసువారు అరెస్టుజేసి రిమాండునం దుంచియున్నారు.

నంద్యాల, సెప్టెంబరు 10:—

స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీయుత డి. రామస్వామినాయుడు గారు సబ్ యిన్స్పెక్టర్లతో గూడి యీ రోజున పాణ్యం గ్రామమునందు బ్రాంచి పోస్టుమాస్టరును శ్రీయుత సత్యనారాయణగారి గృహమును, జిల్లా బోర్డు పాఠ్యాయులను శ్రీయుతులు ఆర్. కంబగిరిరాజు, గంగయ్య, రామకృష్ణయ్యగార్ల గృహములను, శ్రీయుతపరకు రామయ్యగారి గృహమును సోదాజేసిరి. కర్నూలుజిల్లా పోలీసు సూపరింటెండెంటు గారును, నంద్యాల అసిస్టెంటు సూపరింటెండెంటు గారును ఆ సమయమున ఆ గ్రామమునందు హాజరైయుండిరి. సోదాజేసిన అనంతరము కొన్ని కాగితములను తీసుకొని పోలీసువారు వెళ్లిపోయిరి.

జిల్లాబోర్డు ప్రాథమికోన్నతపాఠశాలల భవనములుగూడా సోదా జేయబడెను ఎవరును అరెస్టు జేయబడలేదు.

ప్రాణ్యంబ్రాంచి పోస్టుఆఫీసునందలి రెండు ఖాలీపోస్టుసంచులు కాల్చబడియుండినట్లుగా రిపోర్టు జేయబడెను. పోలీసువారు దర్యాప్తు గావించుచున్నారు. (స్వ. వి.))

మంగళగిరి

సెప్టెంబరు 11:—

నిన్నటిదినం యిచ్చట హరటాలు సందర్భమున చాలకొట్లు మూసివేసిరి. యీ రోజున నిషిద్ధకరపత్రములు పంచినందుకు శ్రీ పూరేరోజేశ్వరరావుగారిని పోలీసువారు డిఫెన్సుఆఫ్ ఇండియా రూల్సుక్రింద అరెస్టుచేసి గుంటూరు తీసుకొనివెళ్లిరి.

శ్రీపూరే వెంకటసుబ్బారావుగారి యిల్లు పోలీసువారు సోదాచేసిరి. యేమియు దొరకలేదు. (స్వ. వి.)

కడప

సెప్టెంబరు 12:— పులివెందుల తాలూకాకు చేరిన కొత్త గంగిరెడ్డిపల్లె గ్రామవాస్తవ్యులును, సుమారు 15 వయస్సు గల శ్రీ సోమరామిరెడ్డి అను బాలుడు ఇండియా రక్షణ చట్టముక్రింద మొన్న 10 వ తేదీ అరెస్టుచేయబడి కడప సబ్ జయిలులో రిమాండునం దుంచబడి యున్నాడు. ఈ బాలుడు 8 వ తరగతి చదివిన విద్యార్థి. ((స్వ. వి.)

బరంపురం

శ్రీ విశ్వనాథదాసుగారి శిక్ష తగ్గించబడుట

బరంపురం, సెప్టెంబరు 11:—

ఇటీవల పురుషోత్తపట్టి అనే గ్రామములో శ్రీ విశ్వనాథదాసు (మాజీ బరిస్సా ప్రధాని)గారు ద్వేషమును రగుల్కొలిపే ఉపన్యాసము గావించారనెడు నేరారోపణతో డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు క్రింద ఎరెస్టుచేసి 3 మాసములు శిక్షవిధించిరి. తాను గావించిన నేరమునకు, శిక్షకు తిరిగివారు అప్పీలుచేసుకోగా రాయబహదూర్ రమేశచంద్రమిత్ర (సెషన్సు జడ్జి గంజాం-పూరి) గారు ఆ శిక్షను తగ్గిస్తూ 5 వారములు మాత్రము శిక్ష నొసంగుతూ తీర్పు చెప్పిరి. (స్వ. వి)

గుంటూరు

సెప్టెంబరు 11:—ఈ దినము చాలమంది విద్యార్థులు విశ్వవిద్యాలయ కళాశాలకు వెళ్లలేదు.

ఆంధ్ర వైద్యకళాశాలకు కొందరు విద్యార్థులు మాత్రమే తరగతులకు హాజరు కాలేరు.

శ్రీయుత కే. కేశవరావునాయుడు సబ్ డివిజనలు మేజిస్ట్రేటు (గుంటూరు) జారీచేసిన శ్రీయుతులు వీరాల కామేశ్వరరావు, యస్. టి. రంగాచార్లు (అరెస్టుచేయబడిన కళాశాల విద్యార్థులను) జరిమానమీద నిన్న వదలివేసిరి.

సెక్షను 144 రద్దు ఉత్తరువు

శ్రీయుత కె. కేశవరావునాయుడు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు గుంటూరు న్యాయవాది సంఘపుకార్యదర్శిగారి పిటిషనుపైన నిన్న తీర్పు చెప్పుచు 13-8-42 ఈతేర్పువారు ఉత్తరవుచేసి జారీలోపెట్టిన సెక్షను 144 సి. ఆర్. పి. సి. ని రద్దు చేయుచు, జిల్లామేజిస్ట్రేటు 7-1-42 నుండి ఇండియా రక్షణచట్టము సెక్షను 56 (1) క్రింద కాంగ్రెసుసభలను ఊరేగింపులను రద్దు చేయు శాసనమువల్ల ఈ సెక్షను 144 సి. ఆర్. పి. సి. అనవసర మని రద్దుచేసిరి.

బొంబాయిరాష్ట్రంలో సామ్యస్థితి

కాల్బాదేవీలో ఊరేగింపు జరిపినందుకు అరెస్టులు

అహమ్మదుబాదులో కాల్పులు

(ఆసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, సెప్టెంబరు 13:—

బొంబాయిరాష్ట్రమంతటను నేడు పరిస్థితులు శాంతంగా నుండినట్లు ప్రభుత్వప్రకటన వెలువడుచున్నది

నగరములో అనేకజనులు మధ్యాహ్నమున భూలేశ్వరు, కల్బాదేవి, గిర్గాములందు గుంపులుగుంపులుగా సమావేశ మగుటకు యత్నించగా పోలీసులు వారిని ఒకచోట చేరనీయనుండా చేసిరి. కల్బాదేవిలో ఒక ఊరేగింపు జరుగగా 12 మందిని పోలీసులు అరెస్టుచేసిరి. ఒక యింటిమేడనుండి సోడా బుడ్డి క్రింద పడవేయబడెను. అందుచే ఒక బాటసారికి గాయములుగా ఆతనికి ఆసుపత్రిలో చికిత్సయొసగబడెను.

అహమ్మదాబాదులో కాల్పులు

స్త్రీల దినోత్సవమునాడు అహమ్మదాబాదులో స్త్రీలు ఊరేగింపులు జరిపిరి. వాటిని పోలీసులు చెదరగొట్టిరి. కొన్ని సమయములలో పోలీసులు లాఠీలు గాసును ఉపయోగించిరి. సుమారు 15 మందిని అరెస్టుచేసిరి. గోలింగావద్ద జనసమూహము పోలీసులపై రాళ్లువేయగా వారు కొన్ని గుండ్లను ప్రేల్చిరి. ఒకడు గాయపడెను. కర్ఫ్యూ వుత్తరువు కాలము పొడిగింపబడెను.

పూనాలో అరెస్టులు

పూనాలో తిలకు మహారాష్ట్ర విద్యాపీఠం కార్యదర్శి శ్రీ వి. వి. అతీత్కరు మిసెస్ పార్వతిబాయి పరంజిపైగార్లు దేశరక్షణనిబంధనలక్రింద అరెస్టు చేయబడిరి.

ఊరేగింపులు జరిపిన నేరమునకై 6 గురికి చెరి 6 నెలల కఠినశిక్ష, రూ 50 జరిమానా ప్రత్యామ్నాయంగా మరి 2, నెలలు, ముగ్గురికి 6 నెలలశిక్ష మాత్రం విధింపబడెను.

జాతీయపతాకోత్సవం సందర్భమున బుధవారం అరెస్టుచేయబడిన యిద్దరు స్త్రీలకు చెరి 6 నెలల కఠినశిక్ష విధింపబడెను.

కలకత్తా నగరంలో అల్లరులు తగ్గుట

కలకత్తా, సెప్టెంబరు 15:—

ఒక వారంరోజుల నుండి అల్లరులు జరిగిన తరువాత యీదినం కలకత్తానగరమున పారుసుస్థలాలందు పరిస్థితులు శాంతంగానుండెను. ఎక్కడనూ ఎట్టి అల్లరిగాని ప్రదర్శనాలు గాని జరిగినట్లు వార్త రాలేదు.

నిన్న నగరము ఉత్తరభాగమున ట్రాంబండ్లను చెడగొట్టి వాటిపై రాళ్లు దుర్వుటమున్నను స్వల్పసంఘటనలు జరిగినట్లు తెలుపబడెను. ఒక ట్రాముబండిని తగులబెట్టు యత్నమును పోలీసువారు భగ్నమొనర్చిరి.

తుపాకులాల్పులు

డంకా, సెప్టెంబరు 11—

డంకాలో జనసమూహంమీద తుపాకులు ప్రేల్చవలసి వచ్చెను. దాని మూలమున కొందరికి గాయాలు తగిలెను.

పోస్టాఫీసును తగులబెట్టుట

బరడ్వాన్, సెప్టెంబరు 13:—

కతియూరాగ్రామంలోపోస్టాఫీసు రికార్డులను యితర సామానులను ఎవరో తగులబెట్టిరి.

బీహారులో సాముదాయికజరిమానాలు

పాట్నా, సెప్టెంబరు 13:—

పాట్నాజిల్లాలో మానర్, బ్రిక్‌పోలీసు స్టేషనులపరిహద్దులలో నందు గ్రామాలపై రూ 50 వేలు, మరి రెండు గ్రామాలవారిమీద రూ 2500 మానర్ పట్టణవాసులమీద రూ14వేలు సాముదాయికజరిమానా విధింపబడినట్లు ప్రభుత్వప్రకటన వెలువడుచున్నది.

నాగాంగులో జరిమానాలు నాగాంగుజిల్లా, సుమారు 78 గ్రామాలపై రూ 67 వేలు జరిమానా విధింపబడెను.

సంయుక్తరాష్ట్రమున మహారాష్ట్రు, ఆగ్రా, జాలాన్, మీరట్, బస్తీ ఘేరాజనీ జిల్లాలలో పలుప్రాంతాలమీద రూ॥ 83805 మొత్తమునకు సాముదాయిక జరిమానాలు విధింపబడెను.

ఒరిస్సాలో జరిమానాలు

మర్గ్లి సబుడివిజనులోను సమీపమునను నుండే 28 గ్రామాలమీద రూ 37500 జరిమానా విధింపబడెను.

ఎర్నాకూ పోలీసుస్టేషను ఏరియాలో గల 13 గ్రామాలపై రూ 5000, టిర్టాల్ పోలీసుస్టేషను ఏరియాలో గల మరి 5 గ్రామాలపై రూ 2000 సాముదాయిక జరిమానా విధింపబడెను.

ఈ జరిమానాలు ముస్లిములమీద విధింపబడవు.

కూఫాంగు ఆక్రమణ

చైనా సేనల విజయం

సంకింగ, సెప్టెంబరు 14:—

చైనాలో చిరియాంగ రాష్ట్రానకు ముఖ్యపట్టణమైన శిన్వావగరమునకు 6 మైళ్లు దూరంగా నున్న కూఫాంగు అను పట్టణమును చైనాసేనలు తిరిగి ఆక్రమించెను.

చిరియాంగ రియాంగ్సీ రైలుమార్గము మీద మధ్యగా నున్న ఘాకియాంగ నగరమునకు యీశాన్యంగా వారాటం తీవ్రంగా జరుగుచున్నది. ఆ రైలుమార్గమునకున్న ఘాకియాంగకికన్నీ మధ్య ఘాకియాంగ నగరం కలదు. ఇది శిన్వావగరమునకు యీశాన్యంగా 30 మైళ్ల దూరంలో వుంది.

క్వాంగుటంగ పరగణాలోని స్వాటో సమీపంలో చాహోమువద్ద నున్న జపాను సైనికమకాములలో దక్షిణ చైనా పటాల మొకటి దండెత్తి అచటి జపాను సేనకు చాలా నష్టం కలుగజేసెను.

హోపిపరగణాలో

ఉత్తర చైనాలోని హోపిపరగణాను ఆక్రమించుకొనుట గత 5 సం॥ల నుండియు జపాను సేనలు విశ్వప్రయత్నంచేసి నిరాశ చెందినవి. అచటిచైనాసేనలను జపానువారు తరిమివేయలేకపోయినందున, అచటి జపాను సేనలు తొలగింపబడినవి. జపానువారు అచట ఉత్తరచైనాలో 4 వేలు ఫిరంగి గూళ్లను నిర్మించుకొనిరి. 3 లేక 5 మైళ్ల కొకఫిరంగిగూడుకట్టిరి. 450 మైళ్ల రస్తాను కూడా గత సంవత్సరం జపానువారు అచట నిర్మించిరి. వాటుమాటుగా యుద్ధంచేసే చైనావారి గూఢచారి కు లబాధపడలేక జపానుసేనలు తొలగింపబడెను.

బర్మాపై విమానదాడి

బర్మాలోని మాండలేమీదను ఇంకా దక్షిణంగాఉన్న ప్రోముమీదను బ్రిటిషు విమానాలు ఈ నెల 12 తేదిని బాంబులు వేసెను. మన విమానములన్నియు క్షేమంగా తిరిగి వచ్చెను. మాండలే రైలుస్టేషనులో రయిబండ్లు ధ్వంసమైనవి. ప్రోము వద్ద ఆయిరావతీనదిలోని స్టీమరుకు బాగా దెబ్బ తగిలెను.

కొద్ది ప్రతులు మాత్రమే గలవు. త్వరపడుడు!!
అనుభవ హోమోపతి వైద్య చింతామణి
ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు పరిశిష్టభాగములుగా నేటి పెంపులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు. 0-1-3 మందుతో 100 మంది రోగులకు ఔషధ మియ్యవచ్చును. ఇట్టిది హోమోపతి వైద్యకళాశాలవారి పాఠ్యగ్రంథము. వైద్యులకు అత్యవసరమైన గ్రంథరాజము. నిరపాయకరమగు విధమున యింజెక్షను మందులు తయారుచేయు విధానము, యింజెక్షనుచేయు విధానము యిందు విపులముగా వ్రాయబడినవి. దీని వెల రు. 3-0-0.
N. B. కాగితము ధర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రింపబడవు.
హోమోపతి మెడికల్ హాల్, చోడవరం (S. O)
కింతాడకోటపాడు పోస్టు, విశాఖపట్నం జిల్లా.

స్త్రీలకు ఋతుసమస్యాధి, ఋతుసంబంధమైన జబ్బులు, వంధ్యత్వము, గర్భస్రావము, గర్భశైథిల్యసంబంధమయిన వ్యాధులు
సుందరి సంజీవని
(ఏనుగ మార్కు)
వాడినచో అమోఘముగా కుదుర్చబడును.
వెల:—నీసా 1-కి రూ. 1, 3 నీసాలు రూ 2-10 లు.
మకరధ్వజ వటి
(బంగారు మిళితమైనది)
ఇంద్రియస్ఖలనము, స్వప్నస్ఖలనము, పుంస్త్వహీనత, వీర్యముల బలహీనతకు శ్రేష్ఠమయినదిగా నిరూపింపబడినది.
వెల:—30 మాత్రల నీసా ఒకటికి రూ
UNJHA PHARMACY
ఉంఝా ఫార్మసి
గాంధీరోడ్, అహమ్మదాబాదు, బొంబాయి 2,
పూనా సిటీ, ఉంఝా.
ఏజంట్లు:— వెంకటేశ అండ్ కో.,
ట్రంక్‌రోడ్, నెల్లూరు.
షరా:— అన్నిచోట్ల ఏజంట్లు కావలెను. కొరువారికి ధరల జాబితా ఉచితము.

ఒక చిన్న చుక్క—
బ్రిల్‌క్రీమ్‌ను
నీ శిరోజములకు ఉపయోగించుము

● చిందిలతలతో ఉండవద్దు... మంచి చక్కటి శిరోజములకు బ్రిల్‌క్రీమ్‌ను ఉపయోగించుము. జిగురు, పిండి ఉపయోగించకుండనే బ్రిల్‌క్రీమ్ శిరోజములను చక్కగా ఉంచును. బ్రిల్‌క్రీమ్‌లో ఉన్న స్వాభావికమైన నూనెలు తదితర వస్తువులు శిరోజముల కుదుళ్లకు చాలిక్కుగా పనిచేయును. సామాన్యముగా శిరోజములకు ఉండు స్వాభావికపదార్థమును తిరిగి తయారుచేయును. నీయొక్క శిరోజములను జాగ్రత్తగా పెంచుకొనుము — ఈరోజునే ఒక బ్రిల్‌క్రీమ్ అడుగుడు.
బ్రిల్‌క్రీమ్- శిరోజములకు మంచి అందము నిచ్చునటువంటిది

501 స్పెషల్ సబ్బును వాడినట్లయితే
ఇంటిలో గుడ్డలను ఉతుకుట
చాల సులభము

గుడ్డలు పగుళ్లు పుట్టకుండ 501 స్పెషల్ సబ్బుకూడా యున్నది. ఇరుకు పెట్టెలు, ఇంటిలో అన్నిచోటులకు ఉపయోగపడు, శ్రేష్ఠమయిన సబ్బు. క్యాబు, బారు, విశ్వ ఉన్నదన్న పనులకు ఇన్ని సబ్బులలో ఏ కొన్ని అందదేయం ప్రైదరాబాదులో. 501 స్పెషల్ సూర్యాపేటలో అల్ల సబ్బులలో ప్రత్యేకమైనదిగా ఉన్నది.
501 స్పెషల్ సూర్యాపేట 501 వాషింగ్ సబ్బుకూడా యున్నది.
పీటిలోపల క్రొవ్వు ఏమాత్రంలేదు.
గుడ్డలు పగుళ్లు పుట్టకుండ 501 స్పెషల్ సబ్బు కాపాడుచున్నది.
501 స్పెషల్ సబ్బుతో ఇంటిలో గుడ్డలు ఉతుకుట కష్టమనిపించిన దీ సబ్బు సులభము
టాంకో సేల్సు డిపార్టుమెంటు,
మద్రాసు & సికింద్రాబాద్.
ది తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం & బొంబాయి.

జమ్ము వెంకటరమణయ్యగారి
లివర్ క్యూర్
నేయుడు

లిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులను కడుపులు యీ 'లివర్ క్యూర్' తప్ప వేరొక మందు ప్రత్యేకత్రుము నందునూ లేదని, సుప్రసిద్ధులైన డాక్టర్లు పొగుడుచున్నారు. వారందరునూ, జమ్ము వెంకటరమణయ్యగారి 'లివర్ క్యూర్' నేడుపయోగించమని సలహానిచ్చుచు, యీ 'లివర్ క్యూర్' ను హెచ్చుగాయోజనమగుచున్నారు. నిస్పృహయోజనములైన నకిలు మందులనువాడి మోసపోకుడు.

జమ్ము వెంకటరమణయ్య & సన్సు.
1/1, బ్రాడీస్ రోడ్, మైలాపూరు, మద్రాసు.
ఇంకను:- బొంబాయి, కలకత్తా, లక్నో, బెంగుళూరు, తిరుచునాపల్లి, విజయనగరము లందునూ ఆకీసులు గలవు.

Keep AWAY THOSE Germs
నిరంతరము వాడవలసిన
కేరళ
COAL TAR SOAP
CARBOLIC
KERALA SOAP INSTITUTE, CALICUT.

కేరళ కోల్‌టార్ సోప్
వ్యాధి క్రిములను సంహరించును

ఘనసార చందిని

శరీరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అందు శరీరోగములను స్త్రీల కనుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకు చందిని అత్తరు సీసా రు0-8-0

పి. శి. వీ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.
నెం. 8.

క్రొత్త
"ఆర్"
ప్రఖ్యాతమైన
ఫౌంటెన్ కలం

మంచి తరగతి ఫౌంటెన్ కలమున కుండవలసిన లక్షణము లన్ని కల్గియున్న ఒక పరిశ్రాత్త కలం. వెల బహు తక్కువ.

14 క్యా॥
బంగారు పాళీ
సన్నని, మీడియం పాయింట్లుగలది.

హోల్డరు అందమైన రంగులలో నుండును సిల్వర్ గ్రేస్, సిల్వర్ రూటీ, గోల్డు బ్రాంచి.

రు. 7-8-0
నికరం వెల

Parr & Sons Ltd

భారతశాసనసభా ప్రారంభము

విరామ తీర్మానముల నిరాకరణము

కాంగ్రెసుసభ్యుల స్థానములు ఖాళీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:—

భారతశాసనసభ నేటి ఉదయము సరి అబ్దుల్ రహీంగారి అధ్యక్షతను ప్రారంభమయ్యెను. దాదాపు 75 మంది సభ్యులు హాజరైరి. కాంగ్రెస్ సభ్యుల స్థానములు ఖాళీగా నుండెను. సర్ ఫిరోజ్ ఖాన్ నూన్, సర్ ఎడ్వర్డు బెంథాలు, డా॥ బి. ఆర్. అంబేద్కారుగారలు రాజభక్తిప్రమాణము చేసికొని సభ్యత్వములు స్వీకరించిరి.

శాసనసభా ద్వారంవద్ద పికెటింగు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:—

దాదాపు నూర్గురు బాలురును, బాలికలును భారతశాసనసభా ద్వారమువద్ద ప్రదర్శనములు గావించి, సభ్యులను లోపలికి వెళ్లకుండజేయ ప్రయత్నించిరి. 'ఎసెంబ్లీని బాయికాటుచేయుడు' 'ఇన్ క్విలాబ్ జిందాబాగు' మున్నగు నినాదములు వేయుచు వారు ద్వారముకడ నిలిచి, సభ్యుల నడ్డగించిరి. సభ్యులు ఈమాటలను నిరాదరణతో జూచి, లోపలికి వెళ్లుకొనిపోయిరి. ఈప్రదర్శనములను, పికెటింగును ఆపుటకు పోలీసులు ప్రయత్నించిరి. కొంత మందిని వారు దూరముగా తీసుకొనివెళ్ళిరి. అక్కడనుండి బాలురు కేకలు వేయుచుండిరి. ఆఖరుకు కొంతమంది బాలురను, బాలికలను పోలీసులు అరెస్టుచేసి లారీలలో తీసుకొనిపోయిరి విద్యార్థినులను ముట్టుకొన్నందుకు కొంతమంది విద్యార్థులు పోలీసుల నాక్షేపించిరి. శాసనసభ తెలుపులు మూసిన తర్వాత గూడ వెనుక బాలికలు మెట్లమీద కూర్చునియుండిరి. ఈ బాలికలను అరెస్టు చేయుండిరి. కాని వారిని కూర్చుండనిచ్చిరి. ఒక సార్జంటు, కొందరు పోలీసులు వారి వద్ద నిలిచియుండిరి. సభ్యులు వెలుపలికి వచ్చువరకు ఈ బాలికలక్కడనే కూర్చునియుండిరి. ప్రదర్శన సమయమున అమెరికా విలేఖరులు తమ కెమిరాలతో ఛాయాపటములు తీసికొనుచుండిరి.

బాలికలను బలవంతముగా పోలీసులారీలో నెక్కించు సమయములేక పోలీసులు సాధ్యమైనంతకాలము వేచియుండినటుస్పష్టము. ఆఖరుకు సా॥ 6.30 కు బాలికలు తిమంతటతామే పోలీసులారీలలో నెక్కుట లేదని మిత్రులు ప్రోత్సహించిరి. తరువాత బాలికలను పోలీసుస్టేషనుకు తీసుకొనిపోయిరి.

శాంతసింగు విరామతీర్మానము

భారత॥ శాసనసభను పికెటు చేయ ప్రయత్నించినప్పుడు ఢిల్లీపోలీసులు బాలికలను అరెస్టు చేసినమీదట వారిని లాగుకొనిపోయి చేసిన అవమానమునకు అసమ్మతి తెలుపుటకుగాను సర్దార్ శాంతసింగుగారు ఒక విరామతీర్మానము ప్రతిపాదింప నోటీసిచ్చియున్నారు.

ప్రభుత్వబిల్లుల ప్రతిపాదనము

నేడు వాల్గు ప్రభుత్వబిల్లులు ప్రతిపాదింపబడెను. న్యాయశాఖసభ్యుడగు సర్ ముల్లాన్ అహమ్మద్ గారు 'ఆపీలింగ్ అండ్ ఏమెండింగ్ బిల్లును (రద్దుచేయు, సవరణచేయు బిల్లు) వాణిజ్యసభ్యుడు రబ్బర్‌కంట్రోలు ఆక్టు ఇండియన్ కంపెనీస్ ఆక్టు సవరణ బిల్లులను, సర్ ఎడ్వర్డు బెంథాలుగారు రైల్వే ఆక్టు, సవరణబిల్లులను ప్రతిపాదించిరి.

రైమును గంట ముందుకు జరుపుట

ఇండియన్ స్టాండర్డు టైమును ఒక గంట ముందుకు జరిపినందుకు అసమ్మతి తెలుపుటకుగాను ఎమ్. ఏ. కాళ్మీగారొక విరామ తీర్మానము ప్రతిపాదించిరి. అనేక శతాబ్దములనుండియు మధ్యాహ్నము 12 గంటలుగా నంగీకరించు ఆచారము యిప్పుడు మారిపోయెననియు, పనులలో నున్నవారికి భోజనమునకు చాల కష్టమగుచున్నదనియు, అనేక యితర యిబ్బందులు కలుగుచున్నవనియు ఆయన చెప్పెను

ప్రతిపాదనము వాదములతో కూడియున్నదని అగ్యక్షుడు చెప్పెను. తమకు యిబ్బందులు కలిగినట్లైతే సవరణను తెలిపిరాయని ఆయన ప్రతిపాదకుని అడిగెను.

కోర్టులో కక్షిదారులు, న్యాయవాద సంఘములవారు కంప్లెయింట్లు చేసిరని కాళ్మీగారు చెప్పిరి.

ప్రభుత్వ ప్రతిఘటన

ప్రభుత్వ పక్షమున హోంమెంబరు సర్ రెజినాల్డు మాక్స్‌వెల్‌గారు ప్రతిపాదనమునకు అభ్యంతరము చెప్పుచు ప్రజలకు యిబ్బంగు లుండెనని ప్రభుత్వమువారికి తెలిసియే యుండెననియు, సైనికావసరములను బట్టి టైమును ముందుకు పెట్టుటవసరమయ్యెననియు చెప్పెను.

ప్రతిపాదనమునకు అనుకూలురగువారిని లేవవలసినదని అగ్యక్షుడు కోరగా ఒక్కరు గూడ లేవలేదు. ప్రతిపాదన నిరాకరింపబడెను.

ఇతర విరామ తీర్మానములు

అగ్యక్షుడుగాని, గవర్నరు జనరలుగాని ఇతర విరామ తీర్మానములను నిరాకరించిరి.

నాణెము పేత్తలనుగూర్చియు, భారతయువకులు గూర్చియు భారత సర్వసేనాధిపతి సెప్టెంబరు 11 తేదీనిచేసిన బ్రాడ్‌కాస్టులో గావించిన వ్యాఖ్యానమును కనుమతిదెలుపుటకై సర్దార్ శాంతసింగు ప్రతిపాదింపదలచిన తీర్మానమును గవర్నరు జనరలు నిరాకరించెను.

ఖనిజముల విషయమై ఇండియా ప్రభుత్వ వైఖరి

ఖనిజముల విషయమై సర్వే యుటిలైజేషన్ బ్రాంచి సలహా సంఘమునకు ఎన్నిక జరగవలెనని డా॥ బి. ఆర్. అంబేద్కరుగారు ప్రతిపాదనగావింపగా ఖనిజసంపత్తిని అభివృద్ధిచేయు విషయమున ప్రభుత్వమువారవలంబించుచున్న పద్ధతిని కె. సి. నియోగిగారు తీవ్రముగా ఖండించిరి. పూర్వము భారతదేశము లోహములతోను ముఖ్యముగా ఉక్కుతోను అనేక వస్తువులుచేసి ఎగుమతి చేయుచుండెననియు, బ్రిటిషువారు వచ్చినవారువారి తమ దీవులకు బ్రిడ్డ సముద్రపుకొనుట తప్ప ఖనిజముల విషయమై మరెట్టి శ్రద్ధగొనకుండిరనియు నియోగిగారు చెప్పిరి. మలయా బర్మాలు పరిపోయిన తరువాత ఆ దేశములనుండి గనులు త్రవ్వి వృద్ధిచేయు బ్రిటిషువారు రక్షణకు తావేలేమి వచ్చిరనియు, వీరికి ప్రోత్సాహ మొసంగుటకు 'యులైటిజేషను బ్రాంచి' ఉపయోగింపబడునేమోయని తనకు అనుమానము కలుగుచుండెననియు నియోగిగారనిరి. ఈ సలహాసంఘము నిపుణులయినదగును, సౌకర్యవంతమైన విషయమై ప్రభుత్వమువారవలంబించు విధానమును కంట్రోలు చేయునా?, ఈ శాఖ రేఖాభిజ్ఞులవిషయమై విచారించుచున్నదా? భూగర్భశాస్త్రము, నేర్పుకొనుటకును, గనులను త్రవ్వుటకును, భారతీయులకెట్టి శిక్షణ మొసంగబడుచున్నది? అని నియోగిగా డడిగిరి.

డా॥ అంబేద్కరు

ఈయుటి టైటిషన్ బ్రాంచి చేయుచున్న పనులకు నేనుగాని, ప్రభుత్వముగాని సిద్ధపడవలసినదేమియు లేదు. ఐనను, నియోగిగారు చేసినట్టి ఉపన్యాసమునకు ప్రత్యుత్తర మొసంగుటకు నేను సిద్ధమైరాలేదు. చర్చ జరిగిన అనంతరమే ప్రతిపాదనము నంగీకరింపరాదని నియోగిగారి అభిప్రాయమగుచో చర్చను ఆపివేయుచవలసినది, అని అంబేద్కరుగారు చెప్పిరి.

ఈ సూచనకు సభవారంగీకరించుటచే చర్చ ఆపివేయబడెను.

సభ్యుల అలవెన్సులు

సభ్యుల అలవెన్సులకు సంబంధించినవిబంధనలు మార్చు విషయమును సభయొక్క ఉపసంఘమునకు పంపవలెనను సూచనను సభావారంగీకరించిరి.

సంతాప తీర్మానములు

సర్ ఇబ్రహీం రహిమతుల్లా, డా॥ రాఘవేంద్రరావు, సర్ అబ్దుల్లాహరూన్, సర్ హెన్రీ గిడ్నీగారల మరణమునకు సభవారు సంతాపము వెలిబుచ్చిరి.

మెరుగాస్కరులో బ్రిటిష్ పురోగమనం

పశ్చిమతీర పట్టణములలో సేనలు ప్రవేశించుట

లండను, సెప్టెంబరు 14:—

మెడగాస్కరుద్వీపములోని పశ్చిమ కోస్తాలోని మెనోంగోండావారేవు ఆదీవిలో వైరృతిగా ఉన్నది. దానిలో బ్రిటిషుసేనలు దిగి దీవి మధ్యభాగంలోకి విస్తరించుచున్నది బ్రిటిషు సేనలను ఎదిరించి ఎవ్వరూ పోరాడుటలేదు.

మజాంగానుండి టన్నారివేవరకు పోవు రహదారిగుండ బ్రిటిషుసేనలు పోవుచున్నవి. మాసేటు నావావరకు పోయి ఆపట్టణమును కూడా నిన్న ఆదివారం ఆక్రమించెను. మరి కొన్ని సేనలు అంద్రిచాబైపునకు పోవుచున్నవి. వాయవ్య భాగమునకూడా అంబాంజాండి దక్షిణముగా పోవుచున్నవి.

ఆదివారంనాడు మజాంగావో వాని మీద నున్న వంతెనను యథాస్థితిలోనే వెళ్ళుటకుండా బ్రిటిషుసేనలు ఆక్రమించెను. కోస్తాపెంట అనేకఊరిప్రదేశాలలో బ్రిటిషు యింజినీర్లు త్వరితంగా వంతెనలు నిర్మించుచున్నారు.

జర్మను ప్రకటన

బర్లిను, సెప్టెంబరు 15:—

మేవాటువానా అను పట్టణమును మెడగాస్కరుద్వీపలో బ్రిటిషువారు ఆక్రమించిరని ఫ్రాన్సులోని విచీప్రభుత్వం ప్రకటించినట్లుగా జర్మనువార్తలో ప్రకటింపబడెను.

అల్లరులవల్ల కలిగిన నష్టం

భారతశాసనసభలో ప్రశ్నలకు ప్రభుత్వసభ్యుని ప్రత్యుత్తరం

ఢిల్లీ, సెప్టెంబరు 14:—

నేటిదినం భారతశాసనసభలో ఛటోపాధ్యాయగారు అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు వాణిజ్యరవాణా డిపార్టుమెంటు సభ్యుడు సర్ ఎడ్వర్డు బెంథాలుగారిట్లు చెప్పిరి:—

ఇటీవల దేశంలో జరిగిన అల్లరుల సందర్భమున రైల్వేలకు కలిగిన నష్టం గురించి ఇంకను లెక్కలు తయారుచేయబడలేదు కాని ఈ నష్టం ఒక కోటి రూపాయలకు తగ్గదని ఊహింపబడుచున్నది.

పోస్టాఫీసులకు నష్టము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:—

కె. సి. నియోగీగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఇటీవల దేశములో జరిగిన అల్లరులలో పోస్టాఫీసులకు కలిగిన నష్టము విషయమై సర్ గురునాథ బేపూరుగారు ఈ క్రింది ప్రకటన గావించిరి:—

జన సమూహములు పోస్టాఫీసుల మీదికి వెళ్లి, బల్లలు, కుర్చీలు, రికార్డులు, ఫారములు తీసుకొనిపోయి తగులబెట్టిరి. రొక్కము, ఇతర విలువగల వస్తువులను అపహరించిరి. కొన్నిచోట్ల పోస్టాఫీసులను తగులబెట్టిరి. చాలా తపాలా పెట్టెలను పొడుచేసిరి. కొన్నిచోట్ల మెయిలు రన్నరుల నుండి టపాలాగుకొనిరి. ఇంతవరకు 550 టపాలాఫీసులపై ప్రజలు దాడిచేసిరి. 63 పూర్తిగా తగులబడిపోయెను. 200 కు చాలా నష్టము కలిగెను. అల్లరులవలన పని జరుగనీలులేక 200 తపాలాఫీసులను మూసివేసిరి.

చాల చోట్ల టెలిగ్రాఫ్, టెలిఫోను తీగెలను తెగగొట్టిరి. స్తంభములను కీకివేసిరి. తీగెలను దొంగిలించిరి. మరమ్మతులు చేయుటకు వెళ్లినవారిని మరమ్మతు చేయనివ్వకపోయిరి. మరమ్మతుచేసినవానిని మరల చెడగొట్టిన సందర్భములుకూడ కలరు.

తపాలా తంతి వార్తలు ఆగిపోవుటవలన ప్రభుత్వమునకు చాల ఆదాయము తగ్గెను. ఇదిగాక ప్రజలకు చాల యిబ్బందులు కలిగెను. ముఖ్యముగా వర్తకులకు నష్టకష్టములు కలిగెను.

కొన్ని రాష్ట్రములలో కొన్ని ప్రాంతములయందు తప్ప తక్కిన దేశమంతటిలోను తపాలా, తంతి శాఖవారిపనులు యథాప్రకారము జరుగుచున్నవి. సాధ్యమైనంతత్వరలో స్థితిగతులను సక్రమపరుచుటకు అన్ని ప్రయత్నములు జరుగుచున్నవి.

ఒక సప్లిమెంటరి ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు యీ అల్లరుల సందర్భమున పోస్టు టెలిగ్రాఫు డిపార్టుమెంటువారు ప్రభుత్వము పట్ల యెంతో శ్రద్ధ భక్తివిశ్వాసములు ప్రకటించుచు పనిచేయుచుండిరని సర్ ఫ్రెడరికు జేమ్సుగారు చెప్పిరి.

ఇందులకు వారు పొందిన ప్రతిఫలం అత్యధికమగు శరవు అలవన్సు మాత్రమే కదా యని పండిత లక్ష్మీకాంత మిత్రగారు రిమార్కు చేసిరి.

ఆగిపోయిన పత్రికాసంపాదకుల సమావేశము

గోయింకాగారి అధ్యక్షతను బొంబాయిలో జరుగుట

బొంబాయి, సెప్టెంబరు 14:—

పత్రికల విషయములో దొరతనమువారు చేసిన పుత్తరువుపట్ల అసమ్మతి తెలుపుటకు దేశంలో కొన్ని పత్రికల సంపాదకులు తమ పత్రికలను నిలిపివేశారు. వారిసభ నేడు బొంబాయిలో యిండియను ఎక్స్‌ప్రెసు (మదరాసు) సంపాదకుడు రామనాథగోయింకాగారి అధ్యక్షతక్రింద జరిగింది. ఈసభకు రాజాలనివారు తంతివార్తలను పంపారు. వారిలో హిందూస్థాన్ టైమ్సు సంపాదకుడు దేవదాసు గాంధీగారొకరు.

అధ్యక్షోపన్యాసం

అధ్యక్షతవహించిన గోయింకాగారిలాగు చెప్పారు.

'ఇండియను సేవలు ప్రెసు కాంగ్రెసు' అనే పేరుతో ఒకసంఘము యేర్పడవలెను. ఇది ప్రజాస్వాతంత్ర్యమార్గముల ననుసరించవలెను.

ప్రతి రాష్ట్రములోను జాతీయపత్రికల సంపాదకుల సభలు జరుగవలెను. వారందరు కలసి సేవలు ప్రెసు రాష్ట్రీయకార్యసంఘములో సభ్యులుగా వుండుటకు తగినవారిని యెన్నుకోవలెను.

ప్రస్తుత పరిస్థితులపై భా॥ శాసనసభలో చర్చ

మాక్స్‌వెల్‌గారు చర్చను ప్రారంభించెదరు

తీర్మానముపై సమ్మతులు తీసికోబడవు

(ప్రత్యేకవిలేఖకి)

ఢిల్లీ, సెప్టెంబరు 14:—

ప్రస్తుత పరిస్థితులగురించి భారత శాసనసభలో ప్రభుత్వసభ్యుడు మంగళవారము నాడు తీర్మానము ఉపపాదించుననియు, మంగళ, బుధ, గురు, శుక్రవారములు మొత్తం నాలుగురోజులు ఈ తీర్మానముపై చర్చ జరుగుననియు తెలియుచున్నది.

ఆనే తీర్మాన ముపపాదింపడం

ఈతీర్మానమును భారతశాసనసభ నాయకుడు ఆనేగారుపపాదించునట్లుగ ముందు తెలుపబడెను. ఈ తీర్మాన ముపపాదింపవలసిన బాధ్యత హోంమెంబరు సర్ మాక్స్‌వెలుగారికి చెందినదనియు, వారీతీర్మాన ముపపాదించుట ఉచితమని ఆనేగారు సూచించిరనియు ఈసూచనను మాక్స్‌వెలుగారుఅంగీకరించెదరనియు తెలియుచున్నది.

మంగళవారమునాడు సర్ మాక్స్‌వెల్‌గారు తీర్మానము ప్రతిపాదించి ప్రస్తుత పరిస్థితులను, వాటిని ఎదుర్కొనుటకై ప్రభుత్వమువారు తీసికొనిన చర్యలను వివరించి, ప్రభుత్వవిధానమును సమర్థించెదరు.

సవరణలు

ఈ ఉపపాదనపై సమగ్రమగు చర్చ జరుగగలదు. తీర్మానమునకు వివిధపక్షముల వారు సవరణల నుపపాదింప నోటీసు ఇచ్చియున్నారు. కాంగ్రెసు నాయకులను విడుదలచేసి జాతీయప్రభుత్వము నేర్పరుపవలయునని ఒక పక్షమువారి సవరణల సారాంశము. ప్రభుత్వ విధానమునకు ఆమోదము తెలుపుచు శాసనోల్లంఘనోద్యమము నరమింపబడువరకు ప్రాణములను అస్తిని సంరక్షించుటకై ప్రభుత్వమువారు తీసికొనిన చర్యలను సక్రమముగ కొనసాగించుచుండవలెనని రెండవరకం సవరణల సారాంశమై యున్నది.

సవరణ లుపపాదింపబడవు

తీర్మానముపై ఉపన్యసించుచు వివిధ పక్షములవారు తమ అభిప్రాయములను తెలుపవలెననియు, ఎవ్వరును సవరణ లుపపాదింపకూడదని అన్నిపక్షములవారు అంగీకరించిరని తెలియుచున్నది. ఈ నాలుగు దినముల చర్చలో అన్నిపక్షములవారు తమ అభిప్రాయములను ప్రకటించెదరు.

వోట్లు వుచ్చకోబడవు

తీర్మానముపై సమగ్రముగచర్చ జరుగునే గాని వోట్లు తీసికొనబడవని తెలియుచున్నది.

రాబోవువారపు కార్యక్రమం

శనివారమునాడు శాసనసభా సమావేశముండదు. సోమవారమునాడు అధికార సభ్యుల బిల్లులపై చర్చజరుగును మంగళ బుధ గురువారములందు అనధికారసభ్యుల తీర్మానములు బిల్లులపై చర్చజరుగును.

ప్రథమమున గోధుమల రేట్ల విషయమై ముస్లింలీగు సభ్యుని ఉపపాదనపై చర్చజరుగును. పిమ్మట ఇటీవల జరిగిన అల్లరులను ఆణచు సందర్భమున మిలిటరివారు పోలీసువారు జరిపిన చర్యలగూర్చి విచారణ సలుపవలయునని షెడ్యూలిస్టు పార్టీ సభ్యుడొక తీర్మాన ముపపాదించును. ఉత్పత్తికై ప్రత్యేకముగ ఒక సభ్యుని నియమింపవలయునని ముస్లింలీగు పార్టీ సభ్యుడుపపాదించును యునైటెడ్ కింగుడంకార్పరేషనువారి చర్యలను పరిశీలించుచు సేవనిలిపిన పార్టీసభ్యుడొక తీర్మానం ఉపపాదించును.

భారత సైనికుల జీతములను అధికము చేయవలయునని సర్దారు శాంతసింగుగారు, కేంద్ర శాసనసభను రద్దుచేయవలయునని కుసువారు ఇస్మీలు ఆలిఖానుగారు తీర్మానముల నుపపాదించెదరు.

19 వ తేదీన డిఫెన్సు సలహాసంఘ సమావేశము, 20 వ తేదీన సప్లయికమిటి సమావేశము జరుగునని తెలియుచున్నది.

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

అంటీరోగములు, విషజ్వరములు మన్నంటక అవి పరీక్ష పోయినది. చురుకుదనము, ఆరోగ్యము, ఉత్సాహము, కలుగును, బల ముండినగాని జనులు కలుగదు.

వాటర్‌బరీస్ కాంపౌండులో నుల్లి, తిరగపారము, లవంగము, తెల్లమిరియము గలవు. ఎముకబలము, కండపుష్టి అను కూర్చును పదార్థములన్నీ ఇందు గలవు. శరీరమునకు రక్షణ యొసంగును. అంటువ్యాధులు రాకుండును. అతి శీఘ్రముగా మానిసి ఉత్సాహ మొసంగును. పిల్లలకు వాటర్‌బరీస్ కాంపౌండుకు మించిన చక్కని మందు లేదు. ఇతర ఔషధములు కూడ కలవు. కండు సైజులు 8 కొ॥ 16 కొ॥ పీసాలు.

వాటర్ బరీస్
కాంపౌండు
దేహదార్ఢ్యమునకు

సువాసనయుతమైన
కొబ్బరినూనెను
మీ శిరోజములకు
పట్టించుడు.



టామ్‌కో
కొబ్బరినూనె

షాంపూలో
మీ శిరోజములను
మర్దనచేయుడు.
టామ్‌కో సేల్స్
డిపార్టుమెంటు:
మద్రాసు, అండు సికింద్రాబాదు.
టాటాఆయిల్ మిల్సు కంపెనీ, లిమిటెడ్.
తూతుకుడి & బొంబాయివారిచే తయారుచేయబడినది.

పాత్రుడుగారి బాలసంజీవిని
లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.
డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,
నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

ఇనుకబస్తాలు, ఇటుకగోడలు
మీ ప్రాణములను కాపాడవచ్చును
లేనిచో
మీరు మీవద్ద ఇన్సూరుచేసుకొనినయడల
మీ ఆశ్రితులను మేము కాపాడుదుము.
ప్రస్తుతము హెచ్చు ప్రీమియం అక్కరలేకుండనే, సివిలియనుల జీవితములకు యుద్ధాపాయమునుండి రక్షణ కలుగును.

చెల్లించిన క్లెయిములు	రూ. 26,00,00,000 లు మించినవి
అమలులోనున్న పాలిసీలు	రూ. 85,50,00,000 లకు దాటినది
1941 సం॥ వార్షికాదాయము సుమారు	రూ. 5,00,00,000
నిధుల మొత్తము దాదాపు	రూ. 30,00,00,000

ఓరియంటల్
గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్.
స్థాపితము. 1874. హెడ్డాఫీసు: బొంబాయి
బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ వీధి. జి.టి. మద్రాసు.
"గ్రేస్ విలా", స్టేషన్ రోడ్డు, గుంటూరు.

మద్రాసు చేనేత పరిశ్రమ
రాష్ట్రీయ సహకార సంఘము
హెడ్డాఫీసు:—1/159, హాంటురోడ్డు.
చేనేత బట్టల న్యూనత్వము, వివిధ రకములు, చౌక ధరలు మీరు ఆశ్చర్యము, సంతోషము కలుగనేయుక మానవు. మద్రాసు చేనేత పారిశ్రమ రాష్ట్రీయ సహకార సంఘము యొక్క యీ క్రింది డిపోలకు మీరు ఎందుకు వచ్చి చూడకూడదు?
1. సహకార కేంద్ర విక్రయశాల, 2/38, పైక్రాఫ్ట్స్ రోడ్డు, ట్రిప్లికేన్, మద్రాసు.
2. బిన్నీ అండ్ కంపెనీ ప్రదర్శనశాల, రత్తిక్ బజారు, మద్రాసు.
3. సహకార విక్రయశాల, 440, బెంగుళూరు రోడ్డు, బళ్లారి.
4. సహకార విక్రయశాల, 47, 48 బజారువీధి, బెజవాడ.
5. సహకార విక్రయశాల, 819, మెయిన్ రోడ్డు, రాజమహేంద్రవరము.
6. సహకార విక్రయశాల, 18, తెరకి కడెయివీధి, రాకుపోర్టు లేటువద్ద, తెప్పకుళం పోస్టు, తిరుచునాపల్లి.
7. సహకార విక్రయశాల, కాలికట్టు.
8. సహకార విక్రయశాల, 98, పాతబజారు, వెల్లూరు.
9. సహకార విక్రయశాల, 347, బజారువీధి, సేలం.
10. సహకార విక్రయశాల, ట్రంక్ రోడ్డు, నెల్లూరు.
11. సహకార విక్రయశాల, 15—31, పెద్దబజారురోడ్డు, కోయంబత్తూరు.
12. సహకార విక్రయశాల, 11—471, మెయిన్ రోడ్డు, తెనాలి.
13. సహకార విక్రయశాల, 1, నవబత్‌ఖాన వీధి, మధుర.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.